ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

యాదాద్రి భువనగిరి

తెలుగు దినపత్రిక

పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 74

శుక్రవారం 16 ఆగస్టు 2024 / చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ / HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD



# ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా భారత్

ప్రపంచం ఎదుగుదలలో భారత్‌ది ప్రత్యేక పాత్ర
వోకల్ ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహం
దేశాభివృద్ధికి నూతన ఆర్థిక విధానాలు అమలు
అన్నిరంగాల్లో ఆధునిక సాంకేతికతకు పెద్దపీట
అంతరిక్ష రంగంలో బలమైన శక్తిగా ఎదిగిన భారత్
వచ్చే ఐదేళ్లలో 75వేల మెడికల్ సీట్ల పెరుగుదల
నూతన నేర చట్టాలతో న్యాయానికే ప్రాధాన్యత
ఎర్రకోట వేదికగా దేశ ప్రజలకు ప్రధాని మోడీ సందేశం
వరుసగా 11వ సారి జాతీయ పతాకావిష్కరణ

## తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా మారాలి
## ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత్ ఎదగాలి



న్యూఢిల్లీ,ఆగస్ట్ 15 : భారత్‌ను ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా మార్చాలని, తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా భారత్‌ను మార్చాలన్నదే లక్ష్యమని ప్రధాని మోడీ అన్నారు.2047 నాటికి వికసిత భారత్ మనందరి లక్ష్యమని తెలిపారు. ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత దేశం ఎదగాలని, దేశాభివృద్ధికి పాలనా సంస్కరణలు అవసరమని, అలాగే న్యాయ వ్యవస్థలో సంస్కరణలు మిగతా 2 లో



## రుణమాఫీ పేరుతో రైతులను మభ్యపెడుతున్న ప్రభుత్వం

మాఫీ జరగనందువల్లనే
రాహుల్ రాష్ట్రానికి రాలేదు
అప్పుడు కరెంట్ పోతే వార్త..
ఇప్పుడు కరెంట్ ఉంటే వార్త
బిఆర్ఎస్ వర్కింగ్
ప్రసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్,ఆగస్ట్15 : కాంగ్రెస్ సర్కార్ రూ.2 లక్షల రైతు రుణమాఫీ పేరుతో రైతులను మభ్యపెడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీరామారావు ఆరోపించారు. రుణమాఫీ సంపూర్ణంగా చేయనందుకే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్రానికి రాలేదని విమర్శించారు. గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయింపులపై మిగతా 2 లో

# తెలంగాణకు స్వేచ్ఛ కల్పించాం

## ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాం



ఆరు గ్యారెంటీలను అమలు చేసి చూపాం
రుణమాఫీతో రైతన్నల్లో ఆనందం కల్పించాం
త్వరలోనే రైతు భరోసా కూడా చేపడతాం
సన్న ధాన్యానికి 5వందల బోనస్ ప్రకటించాం
అందెశ్రీ జయజయహేను రాష్ట్ర గీతంగా ప్రకటించాం
సాంస్కృతిక పునరుజ్జీవానికి నాంది పలికాం
అప్పులకుప్పగా చేసిన రాష్ట్రాన్ని సరిదిద్దుతున్నాం
అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి..మోయలేని భారం కల్పించం
నెహ్రూ నుంచి రాజీవ్ వరకు అందరూ దేశాం కోసం కృషి
నెహ్రూ విధానాలే సస్య విప్లవానికి నాంది పలికాయి
గోల్కొండ కోట వేదికగా సిఎం రేవంత్ స్వాతంత్ర్య సందేశం

హైదరాబాద్,ఆగస్ట్ 15 : తెలంగాణలో గత పదేళ్లలో కోల్పోయిన స్వేచ్ఛను పునరుద్ధరించడంతో పాటు.. ఇచ్చిన హామీలను అమలు చేస్తూ చిత్తశుద్ధితో పాలన సాగిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆరుగ్యారెంటీల్లో భాగంగా రైతులకు రుణమాఫీ చేశామని, అలాగే రైతుభరోసా కూడా త్వరలోనే అందచేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలను అమలు చేయడం

## సీతారామ ప్రాజెక్ట్ జాతికి అంకితం

3

సీతారామ ప్రాజెక్టు పైలాన్‌ను ఆవిష్కరణ
బాగోతం బయటపడుతుందనే డిపిఆర్ ఇవ్వలేదు
ఖమ్మం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే సీతారామ ప్రాజెక్ట్
పదేళ్లు అధికారంలో ఉన్నా కెసిఆర్ ఖమ్మంను పట్టించుకోలేదు
సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవంతో సిఎం రేవంత్ రెడ్డి



## నగరంలో దంచికొట్టిన వర్షం

రోడ్లన్నీ జలమయంతో
వాహనాదరుల ఇబ్బందులు
మరో రెండు రోజులు వర్షాలు
తప్పవన్న వాతావరణశాఖ

హైదరాబాద్,ఆగస్ట్15 : నగర వ్యాప్తంగా గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. రహదారిపై వర్షం నీరు చేరడంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. సెలవురోజు కావడంతో సాయంత్రం ఇంటి నుంచి బయటికొచ్చిన నగరవాసులు తడిసి ముద్దయ్యారు. మరికాసేపట్లో హైదరాబాద్ లో మరింత భారీ వర్షం కురిసే అవకాశముందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, అమీర్‌పేట్, ఎస్ఆర్‌నగర్, మధురానగర్, సనత్‌నగర్, ఈఎస్ఐ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్‌రోడ్, చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి, మిగతా 2 లో

## గుట్టలో రెండు వేల ఫీట్ల జాతీయ పతాకంతో కదం తొక్కిన ఎస్.వీ.ఎన్ తిరంగా ర్యాలీ!!

### గుట్టలో ఆకట్టుకున్న త్రివర్ణ ర్యాలీ

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలో తిరంగా ర్యాలీని ఎస్.వీ.ఎన్ డిజిటల్ స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మక్తల ఫౌండేషన్ మరియు ఎస్.వీ.ఎన్ డిజిటల్ హైస్కూల్ లు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఎస్.వీ.ఎన్ డిజిటల్ స్కూల్ వ్యవస్థాపకులు గొట్టిపర్తి భాస్కర్, యాదగిరిగుట్ట తిరుమల నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ గిరిధర్, మక్తల ఫౌండేషన్ చైర్మన్ జలంధర్ గౌడ్ లు ప్రారంభించారు. త్రివర్ణ పతాకాన్ని పట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు.2000 ఫీట్ల జాతీయ పతాకం పట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు. యాదాద్రి ఏసిపి రమేష్ కుమార్ తహసిల్దార్ వెంకటేశ్వర్లు, నాయబ్ తహసిల్దార్ నరసింహారావు, మండల అభివృద్ధి అధికారి నవీన్ కుమార్, యాదగిరిగుట్ట మాజీ ఎమ్మెల్యే ముడుంబై జయ మోహనాచార్య, సూపరింటెండెంట్ వెంకటరమణ సలీం లు తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు.





.. వివరాలు 3లో

ప్రతి అక్షరం • ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
16 ఆగస్టు
2024





# ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా భారత్

అవసరమని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. అంతరిక్షంలో భారత్ స్పేస్ స్టేషన్ త్వరలో సాకారం కావాలన్నారు. మనం అనుకుంటే 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని, 'వికసిత్ భారత్ 2047' నినాదం.. 140 కోట్ల మంది ప్రజల కలల తీర్మానమని అన్నారు. దళితులు, పీడితులు, ఆదివాసీలు గౌరవంగా బతకాలని, వోకల్ ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహమని, వోకల్ ఫర్ లోకల్ నినాదం ఆర్థిక వ్యవస్థలో మార్పు తెచ్చిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 78వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రకోటపై జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.. భారీ సంస్కరణలు తెచ్చేందుకు ప్రభుత్వం సంకల్పం తీసుకుందని, దేశాభివృద్ధికి నూతన ఆర్థిక విధానాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఉపాధి కల్పనలో గణనీయమైన ప్రగతి సాధించామని, యువతకు నూతన ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వ న్నాయన్నారు. అన్నిరంగాల్లో ఆధునిక సాంకేతికతను పెద్దపీట వేస్తామని, భారత్ త్వరలోనే ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందన్నారు. స్వయం సహాయక రంగాలకు ఇప్పటి వరకు రూ.9 లక్షల కోట్ల రుణాలు ఇచ్చామని, కోటి మంది మహిళలను లక్షాధికారులుగా మారుస్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. వికసిత్ భారత్ థీమ్ తో హార్ ఘర్ తిరంగా పేరుతో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు జరుగుతున్నాయని అన్నారు. దేశం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుందామని, దేశం కోసం జీవితాలని పణంగా పెట్టిన మహనీయులు ఎందరో ఉ న్నారని, భారత ప్రస్థానం ప్రపంచానికే స్ఫూర్తిదాయకమని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ప్రాణాలర్పించిన మహనీయులకు దేశం రుణపడి ఉందని, శతాబ్దాల తరబడి దేశం బానిసత్వంలో మగ్గిందని, స్వాతంత్ర్యం కోసం ఆనాడు 40 కోట్ల మంది ప్రజలు పోరాడారని, ఇప్పుడు మన దేశ జనాభా 140 కోట్లకు చేరిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 140 కోట్ల మంది ప్రజల కలలను సాకారం చేయాలని, లక్ష్యాన్ని



నిర్దేశించుకుని ముందుకు సాగాలని అన్నారు. కొన్నేళ్లుగా వివక్షలు దేశాన్ని ఇబ్బందిపెట్టాయని.. ఈ సందర్భంగా వివక్ష బాధిత కుటుంబాలకు మోదీ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సర్జికల్ స్ట్రైక్స్ దేశ ప్రజలు సగర్వంగా స్మరించుకుంటున్నారని, అభివృద్ధి బ్లూ ప్రింట్‌గా సంస్కరణలు తీసుకొస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. 'నేషన్ ఫస్ట్.. రాష్ట్ర హిత్ సుప్రీం' సంకల్పంతో ముందుకెళ్తున్నామని, బ్యాంకింగ్ రంగంలో ఎన్నో సంస్కరణలు అమలుచేశామని చెప్పారు. భారత్ బ్యాంకింగ్ వ్యవస్థ ప్రపంచంలోనే బలమైందని అన్నారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా 15 కోట్ల మందికి లబ్ధి చేకూరుతుందని, భారత్‌లో చిరు ధాన్యాలు ప్రపంచంలో అందరికీ చేరాలని మోదీ ఆకాంక్షించారు. అంతరిక్ష రంగంలో భారత్ బలమైన శక్తిగా ఎదిగిందని, వందల కొద్దీ స్టార్టప్‌లు వచ్చాయని, ప్రైవేట్ ఉపగ్రహాలు, రాకెట్లు ప్రయోగిస్తున్నారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మరో 10 కోట్ల మంది మహిళలు.. కొత్తగా స్వయం సహాయక సంఘాల్లో చేరారన్నారు. మౌలిక సదుపాయాల్లో పెను మార్పులు తీసుకొచ్చామని, దేశ హితమే ప్రథమ ప్రాధాన్యమని ఆయన అన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని, మన కలలు సాకారమయ్యే రోజు ఎంతో దూరంలో లేదన్నారు. నూతన నేర చట్టాల్లో శిక్షల కంటే న్యాయానికే ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వ ప్రమేయం అతితక్కువగా ఉండేలా పౌర సేవలు ఉంటాయని, ఏఐ రంగంలో పురోగతితో ప్రపంచ ప్రగతిలో భారత్ పాత్ర పెరిగిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. జీవన సౌలభ్యమే లక్ష్యంగా ప్రభుత్వ సేవలు అందాలని, ఒకప్పుడు సెల్‌ఫోన్లు దిగుమతి చేసుకున్న వాళ్లమని, ఇప్పుడు భారత్‌లోనే తయారు చేసుకుంటున్నామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. వైద్య విద్య కోసం లక్షలు ఖర్చుచేసి విదేశాలకు వెళ్తున్నారని, విద్య కోసం విదేశాలకు వెళ్లే దుస్థితి తప్పిస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఐదేళ్లలో 75వేల మెడికల్ సీట్లు రాబోతున్నాయని తెలిపారు. చంద్రయాన్ ప్రయోగం యువతలో శాస్త్రీయ ఆసక్తిని పెంచిందని, ప్రపంచానికి సేంద్రీయ ఆహారం అందించే స్థాయికి మన రైతులు చేరాలని ప్రధాని ఆకాంక్షించారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మోదీ స్పష్టం చేశారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే.. భయపడే పరిస్థితి తీసుకొస్తామన్నారు. ఇండియా 5జీతో ఆగదని.. 6జీపైనా అధ్యయనం కొనసాగుతోందని తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా భారత్‌ను తయారుచేస్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# నగరంలో దంచికొట్టిన వర్షం

## మొదటి పేజీ తరువాయి

గాంధీ నగర్, కవాడీగూడ, దోమలగూడ, జగద్గిరిగుట్ట, షాపూర్, జీడిమెట్ల, బాలానగర్, సుచిత్ర, గుండ్ల పోచంపల్లి, సూరారం, బహదూర్‌పల్లి, కూకట్‌పల్లి, ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్, నిజాంపేట్, బాచుపల్లి, ప్రగతినగర్, కేపీహెచ్‌బీ కాలనీ, ఖైరతాబాద్, లక్డీకాపూల్, హిమాయత్‌నగర్, నారాయణగూడ, బషీర్‌బాగ్, అబిడ్స్, నాంపల్లి, కోఠి, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, ఆల్వాల్, ప్యాట్నీ, ప్యారడైజ్, బేగంపేట్, చిలకలగూడ, మారేడ్‌పల్లి, మేడ్చల్, కండ్లకోయ, కృష్ణాపూర్, దుండిగల్, గండిమైసమ్మ, మలక్ పేట్, చంపాపేట్, సైదాబాద్, చైతన్యపురి, సంతోష్ నగర్, కొత్తపేట, సరూర్ నగర్, ఎల్బీనగర్, వనస్థలిపురం తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ స్తంభించింది. తెలంగాణలో మరికొన్ని రోజులు మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. గురువారం నుంచి ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, సంగారెడ్డి, మెదక్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, మల్కాజ్‌గిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.ఆగస్టు 16 నుంచి 18 వర కు తెలంగాణలోని పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వివరించింది. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని.. గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని ఐఎండీ హెచ్చరించింది. ఇవాళ హైదరాబాద్‌లోని చాలా ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. సాయంత్రం 6 గంటలకే వర్షం ప్రారంభమైంది. వర్షాలధాటికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలకు హెచ్చరికలు జారీ చేశారు.

# రుణమాఫీ పేరుతో రైతులను మభ్యపెడుతున్న ప్రభుత్వం

## మొదటి పేజీ తరువాయి

హైకోర్టు నుంచి ఎప్పుడైనా తీర్పు రావొచ్చని తెలిపారు. మైసూర్ బజ్జీలో మైసూర్ ఉండదనేది ఎంత వాస్తవమో, జాబ్ క్యాలెండర్లో జాబ్స్ ఉండయనేది అంతే నిజమని సెటైర్లు వేశారు. ఆగస్టు 15లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ అబద్ధం చెప్పారని మండిపడ్డారు. స్టేషన్ ఘనపూర్‌కి త్వరలోనే ఉప ఎన్నిక వస్తుందని.. అక్కడి నుంచి బీఆర్ఎస్ నేత రాజయ్య గెలుపు ఖాయమని
ధీమా వ్యక్తం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కడియం కావ్య, శ్రీహరిని ప్రజలు త్వరలోనే నిలదీస్తారని హెచ్చరించారు. 'ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావుపై హైకోర్టుకు వెళ్ళాం. మిగతా వారిపై కూడా సుప్రీంకోర్టుకు వెళతాం. అసెంబ్లీ ఎన్నికల్లో 14 స్థానాల్లో స్వల్ప తేడాతో ఓడిపోయాం. నేతలు, కార్యకర్తలు బాధపడాల్సిన పనిలేదు, భయపడాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ అడ్డగోలు హామీలను ప్రజలు నమ్మి మోసపోయారు. సీఎం రేవంత్ రెడ్డి 8 నెలల పాలనలో రాష్ట్రంలో కరెంట్ మాయమైంది. కేసిఆర్ పాలనలో కరెంట్ పోతే వార్త, రేవంత్ పాలనలో కరెంట్ ఉంటే వార్త. ఊసరవెల్లులు పాలన చేస్తే తొండలు, బల్లుల వల్ల కూడా కరెంట్ పోతుంది. నోటిఫికేషన్ ఇవ్వకుండానే 30వేల ఉద్యోగాలు ఎలా ఇచ్చారు. కాంగ్రెస్ నిజస్వరూపం తెలంగాణ యువతకు ఇప్పుడిప్పుడే అర్థం అవుతోంది. జాబ్ క్యాలెండర్ పేరుతో జాబ్‌లెస్ క్యాలెండర్ విడుదల చేశారు. రేవంత్ ప్రభుత్వం రైతుబంధు ఎగ్గొట్టి రుణమాఫీ అని బిల్డప్ ఇస్తోంది. ఆగస్టు 15 వచ్చినా రెండు లక్షల రుణమాఫీ కాలేదు. అందుకే రాహుల్ గాంధీ రమ్మన్నా రావడం లేదు. రేవంత్ రెడ్డి తులం బంగారం కాదు తులం ఇనుము కూడా ఇవ్వరు. ఆసరా రూ.4 వేలు పెంచుతాం అని మాట తప్పారు. బీఆర్ఎస్‌ది కుటుంబ పాలన అని విమర్శలు చేశారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా రేవంత్ రేవంత్ సోదరులే కనిపిస్తున్నారు. ఇది కుటుంబ పాలన కాదా? కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు నెరవేర్చాలి. లేదంటే ప్రజల్లోనే వారి వైఫల్యాలను ఎండగడతాం. రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డి కంపెనీకి రూ. వెయ్యి కోట్ల టెండర్ ఇచ్చారు. రాష్ట్రం దివాళా తీసిందని రేవంత్ మాట్లాడుతున్నారు. ఇలా అబద్దాలు చెబితే ఎవరైనా నమ్ముతారా? 2019లోనే మా సర్కార్‌తో కాగ్నిజెంట్ ఒప్పందం చేసుకుంది. కాగ్నిజెంట్‌ను కాంగ్రెస్ తీసుకొచ్చినట్లుగా కవరింగ్ ఇస్తున్నారు. మాయ మాటలు, స్టంట్లతో ప్రభుత్వం ఎక్కువ రోజులు నడపలేరు' అని కేటీఆర్ పేర్కొన్నారు. '2014లో కాంగ్రెస్ సర్కార్ మాకు రాష్టాన్ని అప్పజెప్పిన నాటికి తెలంగాణ రూ.300 కోట్ల రెవెన్యూ మిగులు రాష్ట్రం. 2023లో మేము తిరిగి రాష్టాన్ని అప్పగించే నాటికి రూ.5 వేల 900 కోట్ల రెవెన్యూ మిగులు ఉంది. అప్పులు చేస్తే రెవెన్యూ మిగులు రాష్ట్రంగా ఎలా ఉంటుంది. బీజేపీతో చీకటి ఒప్పందం చేసుకోవడానికి మాకేం ఖర్మ. మాకు ఒప్పందం ఉంటే మా ఇంటి ఆడ బిడ్డ ఇన్ని రోజులు జైలులో ఉంటుందా. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ వీపు చింతపండు అవుతుంది. త్వరలోనే అన్ని నియోజక వర్గాల్లో శిక్షణ తరగతులు పెడతాం. కేసీఆర్ పూర్తి చేసిన సీతారామ ప్రాజెక్ట్‌ను రేవంత్ తానే పూర్తి చేసినట్లు చెబుతున్నారు. ఈ స్టంట్లతో ప్రజలను మోసం చేయలేరు' అని కేటీఆర్ అన్నారు.

# తెలంగాణకు స్వేచ్ఛ కల్పించాం

కాంగ్రెస్ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ సాధించుకొని దశాబ్ద కాలమైనా రాష్ట్ర గీతం లేని పరిస్థితి మొన్నటి వరకు ఉందని సీఎం రేవంత్ అన్నారు. ప్రముఖ ప్రజాకవి అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ...' గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించి ఆ లోటును భర్తీ చేశామని, తద్వారా సాంస్కృతిక పునరుజ్జీవనానికి నాంది పలికామని వ్యాఖ్యానించారు. నేటి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు ఎందరో మహనీయుల త్యాగ ఫలం అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. గోల్కొండ కోటలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రేవంత్ పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలను సీఎం తిలకించారు. అంతకుముందు పరేగడ్ గ్రౌండ్‌లో అమరులకు నివాళి అర్పించారు. మా సిద్ధాంతం గాంధీ సిద్ధాంతం. మా వాదం గాంధేయవాదం. తెలంగాణ రాష్ట్ర పేరును సూచించే సంక్షిప్త అక్షరాల విషయంలో టిఎస్ స్థానంలోటిజిని ప్రభుత్వం పునరుద్ధరించింది. ఇది ప్రజల ఆకాంక్ష. మా ప్రభుత్వం అధికారం చేపట్టేనాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా విధ్వంసమై ఉంది. గత పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అప్పు దాదాపు 10 రెట్లు పెరిగింది. రాష్ట్ర ఆవిర్భావ సమయంలో రూ.75,577 కోట్లుగా ఉన్న అప్పు, గత ఏడాది డిసెంబరు నాటికి దాదాపు రూ.7 లక్షల కోట్లకు చేరింది. దీనిపై శ్వేతపత్రం కూడా విడుదల చేశాం. దయనీయ స్థితిలో ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచేందుకు ఆర్థిక పునరుజ్జీవనం అవసరం అని భావించాం. ఆ దిశగా రాష్ట్ర అప్పులను రీస్ట్రక్చర్ చేయించే ప్రయత్నంలో ఉన్నాం. ఇటీవల అమెరికా పర్యటనలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో సమావేశమయ్యాం. తక్కువ వడ్డీలతో రాష్టాభివృద్ధికి అవసరమైన నిధులు సమకూర్చుకునే అంశంపై మా మధ్య సానుకూల చర్చలు జరిగాయని చెప్పడానికి సంతోషిస్తున్నాను. గతంలో మాదిరిగా అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి... రాష్ట్ర ప్రజల నెత్తిన మోయలేని
భారం మోపే పనులు మేం చేయబోం అని స్పష్టం చేశారు. ఆర్థిక అవరోధాలు ఉ న్నా ప్రతి ఇంటా సౌభాగ్యాన్ని నింపాలనే మహాసంకల్పంతో రూపొందించిన అభయహస్తం హమీలన్నీ తూ.చ తప్పకుండా అమలు చేసే ప్రయత్నం చేస్తున్నాం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.. పంచవర్ష ప్రణాళికలు రచించి, ఈ దేశానికి వ్యవసాయ, పారిశ్రామిక అభివృద్ధి అన్నవి రెండు కళ్లు అని నమ్మి ఆ దిశగా తొలి అడుగులు వేయించిన దార్శనికుడు పండిట్ నెహ్రూ, ఆయన ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టులను మనం ఈ రోజు ఆధునిక దేవాలయాలుగా పిలుచు కుంటున్నాం. ఈ దేశంలో కోట్లాది ఎకరాలు పంటలతో పచ్చతోరణాన్ని కట్టుకున్నాయంటే దానికి కారణం నెహ్రూ ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టులే. నాగార్జున సాగర్, శ్రీశైలం, భాక్రానంగల్, శ్రీరాంసాగర్ లాంటి ప్రాజెక్టులు నెహ్రూ ప్రారంభిస్తే... ఆ తర్వాత వాటిని పూర్తి చేసి, కోట్లాది మంది రైతుల పొలాలకు సాగు జలాలు పారించిన ఘనత స్వర్గీయ ఇందిరాగాంధీకి దక్కుతుంది. అంతేకాదు, పారిశ్రామికంగా బిహెచ్ఇఎల్, ఇసిఐఎల్, ఐడిపిఎల్, మిథాని వంటి ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలు ఆ స్వర్ణయుగంలో నెలకొల్పబడినవే. హరిత విప్లవం, శ్వేత విప్లవం, నీలి విప్లవం చేపట్టి అన్నిరంగాల సమగ్రాభివృద్ధికి కృషిచేసిన ఘనత నాటి ప్రభుత్వాలది. బడా పారిశ్రామిక వేత్తలకు మాత్రమే తెలిసిన బ్యాంకింగ్ వ్యవస్థను జాతీయాకరణతో గ్రామీణ ప్రజల చెంతకు చేర్చిన ఘనత, ప్రతి పౌరుడుకి బ్యాంకును అందుబాటులోకి తెచ్చిన గొప్పతనం ఆ నాటి దార్శనికుల వల్లనే జరిగింది. 1947 వరకూ ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకున్న మనదేశం, ఈ నాడు ప్రపంచంలో ఆహారధాన్యాలను అత్యధికంగా ఉత్పత్తి చేస్తున్న దేశాలలో ఒకటిగా ఎదగడానికి కారణం స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ ప్రవేశ పెట్టిన హరిత విప్లవమే. ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం ప్రజల సామాజిక, ఆర్థిక పునరుజ్జీవనానికి గీటురాయిగా మారింది. స్వర్గీయ రాజీవ్ గాంధీ ప్రధానిగా దేశం టెలికమ్యూనికేషన్స్ రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారు. అంతరిక్ష, అణుశక్తి కార్యక్రమాల్లో స్వదేశీ పరిజ్ఞానాన్ని వినియోగించే అతికొద్ది దేశాల సరసన భారతదేశాన్ని ఆనాడే నిలుపగలిగారు' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచ చరిత్రలోనే అహింసనే ఆయుధంగా మలిచి చేసిన మహా సంగ్రామం మన స్వాతంత్ర్య పోరాటమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వరంగల్ డిక్లరేషన్ అమలులో భాగంగా రుణమాఫీ చేస్తున్నాం. రుణమాఫీ అసాధ్యమని కొందరు వక్రభాష్యం చెప్పారు. రూ.2 లక్షల వరకు అమలు చేసి చూపిస్తున్నాం. సాంకేతిక కారణాలతో కొందరికి రుణమాఫీ కావడం లేదు. అలాంటి వారిని గుర్తించి అందజేస్తాం. కలెక్టరేట్లలో కౌంటర్లు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తాం. ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో రెండు ఇప్పటికే అమలు చేశాం. ఆరోగ్యశ్రీ పథకానికి పూర్వ వైభవం తెచ్చాం. దీని పరిమితిని రూ.10 లక్షలకు పెంచాం. ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునికీకరణకు కట్టుబడి ఉన్నాం. అర్హులైన అందరికీ రైతు భరోసా అందిస్తాం. గత ప్రభుత్వం అనర్హులకు రైతుబంధు ఇచ్చింది. త్వరలో రైతు భరోసా పథకాన్ని ప్రారంభించబోతున్నాం. సన్నరకం వరి సాగును ప్రోత్సహించేందుకు రూ.500 బోనస్ చెల్లిస్తాం. దీని కోసం 33 రకాల వరి ధాన్యాలను గుర్తించాం. పెండింగ్ ధరణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించాం. భూ సమస్యల పరిష్కారానికి సమగ్ర చట్టం తీసుకురావాలని భావిస్తున్నాం. డ్రగ్స్ నియంత్రణకు కఠిన నిర్ణయాలు తీసుకున్నాం. టీ-న్యాబ్‌ను బలోపేతం చేశాం. సైబర్ మోసాలు, నేరాల బారిన పడిన వారికి సహాయం కోసం 1930 నంబర్ ఏర్పాటు చేశాం. త్వరలో విద్యా కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. అంగన్వాడీలను ప్రీప్రైమరీ స్కూళ్లుగా మార్చబోతున్నాం. ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లను నిర్మిస్తాం. ఇటీవలే స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేశాం. ఇది విప్లవాత్మక మార్పులకు
మలుపు కాబోతోంది. స్కిల్ వర్సిటీకి ఆనంద్ మహీంద్రాను ఛైర్మన్‌గా నియమించాం. తెలంగాణను ప్రపంచానికి ముఖద్వారంగా మార్చాలి. రాష్ట్ర బ్రాండ్‌ను విశ్వవేదికపై సగర్వంగా చాటాలి. ఇటీవల పెట్టుబడుల సాధన కోసం అమెరికాలో పర్యటించాం. దిగ్గజ సంస్థల అధినేతలు, ప్రతినిధులతో భేటీ అయ్యాం. ఫ్యూచర్ స్టేట్‌గా తెలంగాణను వారికి పరిచయం చేశాం. మరోవైపు హైదరాబాద్ నగరాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించడానికి హైడ్రా ఏర్పాటు చేసుకున్నాం.' అని రేవంత్‌రెడ్డి తెలిపారు.పాలకులు తప్పు చేస్తే నిలదీసే స్వేచ్ఛ తెలంగాణలో ఉందన్నారు. పరిపాలనలో లోటుపాట్లు ఉంటే సూచనలు, సలహాలు స్వీకరించే సౌలభ్యం కల్పించామని తెలిపారు. ప్రతి నిర్ణయంలో ప్రజాహితాన్ని చూస్తున్నామని... లోతైన సమీక్షలతో మంచి చెడులను విశ్లేషించామన్నారు. మెజారిటీ వర్గాల ప్రయోజనాలే ప్రామాణికంగా పాలన చేస్తున్నామని.. ఇంతటి వ్యవస్థలో లోటు పాట్లు ఉ ండొచ్చని... మా నిర్ణయాలలో తప్పు జరిగితే సరిదిద్దుకుంటున్నామన్నారు. ఎవరైనా తప్పుడు ఆరోపణలు చేసినప్పటికీ సంయమనం పాటిస్తున్నామని తెలిపారు. ఇది ప్రజాస్వామ్యం అన్న స్పృహ, స్ఫూర్తితో పాలన చేస్తున్నామన్నారు.
తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామన్నామని దాన్ని అక్షరాలా అమలు చేస్తున్నామని తెలిపారు రేవంత్ రెడ్డి. ఇచ్చిన మాట ప్రకారం ప్రజాపాలన సాగిస్తున్నామని... ప్రజలందరికీ సామాజిక న్యాయం, సమానావకాశాలు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. అమరుల ఆశయాలు, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశ గా సాంస్కృతిక పునరుజ్జీవనం, ఆర్థిక పునరుజ్జీవనానికి సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రముఖ ప్రజాకవి అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ...' గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించి తెలంగాణ సాధించుకొని దశాబ్ద కాలమైనా రాష్ట్ర గీతం లేని పరిస్థితిని భర్తీ చేశామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో విస్తృత వైద్యసేవలు అందించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి ప్రత్యేక డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డు జారీచేసే చేస్తామని తెలిపారు. పౌరుల ఆరోగ్య సంబంధిత సమాచారం ఒకే చోట అందుబాటులో ఉంటే సులభంగా రోగనిర్ధారణ, సత్వర చికిత్సకు వీలుంటుందనే ఈ ఆలోచన చేశామన్నారు. 2014లో కాంగ్రెస్ అధికారం కోల్పోయే నాటికి గ్యాస్ ధర 410 రూపాయలు ఉ ంటే..నేడు అది 1200లకు చేరిందన్నారు. అందుకే తిరిగి దాన్ని 500 రూపాయలకే ఇవ్వాలన్న సంకల్పంతో మహాలక్ష్మి పథకం ఫిబ్రవరి 27న ప్రారంభించామన్నారు. 40 లక్షల మంది లబ్ధిదారులతో మొదలైన ఈ పథకం నేడు 43 లక్షల మందికి చేరిందన్నారు. పేదలకు విద్యుత్ బిల్లుల భారం తగ్గించాలన్న భావనతో గృహజ్యోతి పథకం అమలు చేస్తున్నామన్నారు. 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వాడే ప్రతి ఇంటికి ఉచిత వెలుగులు పంచుతున్నామని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ప్రస్తుతం 47 లక్షల 13 వేల 112 మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు. వ్యవసాయరంగం అత్యంత ప్రాధాన్యత అంశంగా తమ ప్రభుత్వం ఉందన్నారు. అందుకే డ్జెట్‌లో 72,659 కోట్ల రూపాయలు కేటాయించామని గుర్తు చేశారు. రుణ భారంతో ఇబ్బంది పడ్డ రైతన్నలు తల ఎత్తుకొని దర్జాగా తిరిగే రోజులు వచ్చాయని పేర్కొన్నారు. రైతు భరోసా పథకాన్ని సక్రమంగా అమలు చేయాలన్న లక్ష్యంతో విధివిధానాలు రూపొందిస్తోందని తెలిపారు.



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉపసంఘం రాష్ట్రంలో పర్యటించి రైతులు, రైతు సంఘాలు, రైతు కూలీలు, మేధావుల అభిప్రాయాలు తీసుకొని విధి విధానాలు రూపొందిస్తోందన్నారు. అనంతరం పథకం అమలు చేస్తామని తెలిపారు. వరి సాగు చాలా విస్తారంగా జరుగుతోందన్న రేవంత్ పండిన పంటకు సరైన గిట్టుబాటు ధర రాక రైతులు నష్టపోతున్నారన్నారు. అందుకే సన్నరకం వరి ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించాలని నిర్ణయించినట్టు తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధరను కల్పిస్తూ, కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నాం. రైతుల సౌలభ్యం కోసం మొన్నటి రబీ సీజన్‌లో ధాన్యం సేకరణ కేంద్రాల సంఖ్యను 7,178కి పెంచామన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో చెల్లింపులు చేస్తున్నామని వివరించారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నాం. నకిలీ విత్తన అక్రమార్కులను ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేస్తోందన్నారు.

**సీతారామ ప్రాజెక్ట్ జాతికి అంకితం**

**సీతారామ ప్రాజెక్టు పైలాన్‌ను ఆవిష్కరణ**

**బాగోతం బయటపడుతుందనే డిపిఆర్ ఇవ్వలేదు**

**ఖమ్మం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే సీతారామ ప్రాజెక్ట్**

**పదేళ్లు అధికారంలో ఉన్నా కెసిఆర్ ఖమ్మంను పట్టించుకోలేదు**

**సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవంతో సిఎం రేవంత్ రెడ్డి**

సీతారామ ప్రాజెక్ట్‌పై మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు బోగస్ మాటలు చెబుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూసుగూడెంలోని సీతారామ ప్రాజెక్టుని మంత్రుల సమక్షంలో ఆయన ప్రారంభించి జాతికి అంకితం చేశారు.
అనంతరం సీతారామ ప్రాజెక్టు పైలాన్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. తొలి పంప్‌హౌస్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ములకలపల్లి మండలం కమలాపురంలో మూడో పంప్ హౌస్‌ను మంత్రి భట్టి విక్రమార్క స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. పదేళ్లు అధికారంలో ఉండి కేసీఆర్, హరీశ్‌రావు సీతారామ ప్రాజెక్టు డీపీఆరే ఇవ్వలేదని.. కమిషన్ల బాగోతం బయటపడుతుందనే అలా చేయలేదని రేవంత్ ఆరోపించారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడే ఖమ్మం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే సీతారామ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని సీఎం అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు నిధుల కోసం ఒత్తిడి చేస్తే నేను మిగతా జిల్లాల గురించి కూడా ఆలోచిస్తున్నా. ఎన్ని ఒత్తిళ్లు ఉన్నా నిధుల కేటాయింపులో ఖమ్మం జిల్లాకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నాం. కేసీఆర్ పది సంవత్సరాలు అధికారంలో ఉండి రూ.లక్షా 80 వేల కోట్లు ఖర్చు పెట్టి ఉ మ్మడి ఖమ్మం జిల్లాకు నీళ్ళు ఇవ్వలేదు. కేసీఆర్, హరీష్ బోగస్ మాటలు చెబుతారు గనుక ఆ పార్టీ నేతలు నీళ్ళ కోసం ఆందోళన చేయలేదు. నాగార్జున సాగర్ నీళు ్ళ రాకపోయినా గోదావరి జలాలతో సాగర్ ఆయకట్టు కోసం వైరా లింక్ కెనాల్ చేపట్టాం. లింక్ కెనాల్ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వెంటపడి చేపించామని అన్నారు. మంత్రి తుమ్మలపై నమ్మకంతో నష్ట పరిహారం ఇవ్వక పోయినా లింక్ కెనాల్‌కు రైతులు భూములు ఇచ్చారు. హరీష్ రావు దూలంలాగా పెరిగారు కానీ బుద్ధి పెరగలేదు. రీ డిజైన్ పేరుతో ప్రాజెక్ట్ అంచనాలు పెంచారు. కమిషన్ల కోసం పంప్ మోటార్లు పెట్టారు. నాలుగేళ్లుగా పంప్ హౌస్ కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదు. ఆరు నెలలు రేయింబవళ్లు కష్టపడి పంప్ హౌస్‌లో నీరు పారేలా చేశాం. కృష్ణా జలాలు రాక పోయినా ఖమ్మం జిల్లాకు గోదావరి నీళ్ళు అందే అవకాశం ఉంది. పొరుగున ఉన్న నల్గొండ జిల్లాతో నీటి పంచాయితీ లేకుండా గోదావరి నీళ్లతో ఖమ్మం జిల్లాలో ఆయకట్టుకు నీరు అందిస్తాం. హరీశ్ అభినందించక పోయినా ఫర్వాలేదు కానీ అవమానించేలా మాట్లాడొద్దు. రానున్న రోజుల్లో 80 శాతం పూర్తయిన ప్రాజెక్టులను మొదటి దశ ప్రాధాన్యంగా పూర్తి చేస్తాం' అని రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తి కట్టడానికి కొత్త అప్పులు తేవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు సీఎం రేవంత్. ఖమ్మం జిల్లాకు ప్రాధాన్యత ఇచ్చి ప్రాజెక్టులు పూర్తి చేశామన్నారు. బీఆర్ఎస్ నేతలు నాలుగేళ్లుగా సీతారామ ప్రాజెక్ట్ పంపులను ఆన్ చేయలేదన్నారు. తాము నీళ్ల చల్లుకోలేదు..గోదావరి తల్లి తమ మీద నీళ్లు చల్లిందన్నారు. నల్గొండ జిల్లాలోనూ అనేక ప్రాజెక్టులు అసంపూర్తిగా ఉన్నాయని చెప్పారు రేవంత్. పాలమూరు జిల్లాలోనూ పరిస్థితులు అలాగే ఉన్నాయని చెప్పారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను కేసీఆర్ కుటుంబం విధ్వంసం చేసిందన్నారు. 1500 కోట్లతో పూర్తి కావాల్సిన ఇందిరా సాగర్ ప్రాజెక్టును ..18వేల కోట్ల అంచనాకు పెంచారని చెప్పారు సీఎం రేవంత్. రూ. 7500 కోట్లు ఖర్చు చేసి చుక్కనీరు గుంట భూమికి ఇవ్వలేదని ధ్వజమెత్తారు. తమ మంత్రుల మధ్య ఎంతో పోటీ ఉందని.. అందుకే గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు పారించాలనే ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ప్రాజెక్టులను నాలుగు భాగాలుగా విభజించామన్నారు. 80 శాతం పెరిగి ..60శాతం, 4 శాతం,20 శాతం ప్రణాళిక ప్రకారం ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తామన్నారు. గోదావరినీటిని కృష్ణా పరివాహక ప్రాంతాలకు తరలించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చేతులు మీదుగా సీతారామ ప్రాజెక్ట్ 3వ పంప్ హౌస్ ను గురువారం ప్రారంభించారు. అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి.. ఉపముఖ్యమంత్రి భట్టిని ఆహ్వానించారు.ఆయన ప్రత్యేక పూజలు చేసి పంపి హౌస్‌ని ప్రారంభించారు. ములకలపల్లి మండలం కమలాపురం దగ్గర మధ్యాహ్నం 12 గంటలకు సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ 3 ని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క చేతులు మీదుగా ప్రారంభించారు. కాగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్ట్ పూసుగూడెం దగ్గర రెండవ పంప్ హౌస్ ను ఈరోజు ప్రారంభించారు.సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఉ మ్మడి ఖమ్మం జిల్లాలో పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాకు త్వరగా నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు, హరిప్రియ నాయక్ నిరసనకు దిగారు. దీంతో వారిని పోలీసులు ముందుగానే అరెస్ట్ చేశారు. ఈ పథకం కింద 3.29 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు, 3.45 లక్షల ఎకరాల స్థిరీకరణ ఆయకట్టుకు నీరివ్వాలన్నది లక్ష్యం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జలయజ్ఞం కింద నాలుగు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించేందుకు రాజీవ్‌సాగర్, ఇందిరా సాగర్ ఎత్తిపోతల పథకాలను అప్పటి ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత పునరాకృతిలో భాగంగా నిర్మాణంలో ఉన్న రెండు ఎత్తిపోతల పథకాల స్థానంలో 'సీతారామ'కు గత భారాస ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 2016 ఫిబ్రవరి 16న రూ.7,926 కోట్లతో దీనికి పరిపాలనా అనుమతి ఇచ్చింది. 2018లో ఈ అంచనా వ్యయం రూ.13,057.98 కోట్లకు పెరిగింది. ఇప్పటికే చేపట్టిన పనులకు పెరిగిన ధరలు, ఇంకా టెండర్లు పిలవాల్సిన డిస్ట్రిబ్యూటరీ పనులకు కలిపి సుమారు రూ.18,600 కోట్ల వ్యయమవుతుందని అంచనా. ఇప్పటి వరకు రూ.7,919.65 కోట్లు ఖర్చుచేయగా సుమారు మరో రూ.పదివేల కోట్లు వ్యయం చేయాల్సి ఉ ంటుంది.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
16 ఆగస్టు
2024




# గుట్టలో 2000 ఫీట్ల జాతీయ పతాకంతో ఎస్.వీ.ఎన్ తిరంగా ర్యాలీ!!

**గుట్టలో ఆకట్టుకున్న తిరంగా ర్యాలీ**

**పోలీసు స్టేషన్ నుంచి పాదాల వద్ద వరకు సాగిన ర్యాలీ**

**దారి పొడుగునా విద్యార్థులకు ప్రశంసలు**

**ర్యాలీలో పాల్గొన్న ఏసీపీ రమేష్ కుమార్ తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎండిఓ నవీన్ కుమార్, సీఐలు రమేష్ కుమార్, రవి కుమార్, నాయబ్ తహసిల్దార్ నరసింహారావు**



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలో తిరంగా ర్యాలీని ఎస్.వీ.ఎన్ డిజిటల్ స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మక్తల ఫౌండేషన్ మరియు ఎస్.వీ.ఎన్ డిజిటల్ హైస్కూల్ లు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఎస్.వీ.ఎన్ డిజిటల్ స్కూల్ వ్యవస్థాపకులు గొట్టిపర్తి భాస్కర్, యాదగిరిగుట్ట తిరుమల నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ గిరిధర్, మక్తల ఫౌండేషన్ చైర్మన్ జలంధర్ గౌడ్ లు ప్రారంభించారు. త్రివర్ణ పతాకాన్ని పట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు. 2000 ఫీట్ల జాతీయ పతాకం పట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు. యాదాద్రి ఏసిపి రమేష్ కుమార్ తహసిల్దార్ వెంకటేశ్వర్లు, నాయబ్ తహసిల్దార్ నరసింహారావు, మండల అభివృద్ధి అధికారి నవీన్ కుమార్, యాదగిరిగుట్ట మాజీ ఎమ్మెల్యే ముడుంబై జయ మోహనాచార్య, సూపరిండెంట్ వెంకటరమణ సలీం లు తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు. యాదగిరిగుట్ట పట్టణ సీఐ రమేష్, ట్రాఫిక్ సిఐ రవికుమార్ పలువురు ఎస్ఐలు విద్యార్థులతో కలిసి పథకాన్ని పట్టుకొని వైకుంఠ ద్వారం వరకు జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. సందర్భంగా మక్తల ఫౌండేషన్ అధ్యక్షులు జలంధర్ గౌడ్ మాట్లాడుతూ ఎంతో మంది మహనీయుల త్యాగాల ఫలితంగా వచ్చిన స్వాతంత్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యాపారం పేరుతో ఇండియాకు వచ్చిన బ్రిటిష్ వారు భారతదేశాన్ని లూటీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎస్.వీ.ఎన్ పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు గొట్టిపర్తి భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులకు క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించడంతోపాటు దేశభక్తి దేశం పట్ల అభిమానం కలగడం కోసం తిరంగా ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు. ఇది యాదగిరిగుట్ట చరిత్రలో సరికొత్త సరికొత్త అధ్యాయానికి శ్రీకారం పలికిందని ఎవరు చేయలేని విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి అందరి మన్ననలు పొందడం విశేషం అని చెప్పారు. విద్యార్థుల యొక్క ధైర్య సాహసాలు... సాధించాలన్న పట్టుదల కారణంగానే ఇది విజయవంతమైందని చెప్పారు. మాజీ ఎంఈఓ ముడుంబై జయమోహనాచార్య మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థులను అన్ని రకాలుగా తీర్చి దిద్దుతున్న ఘనత ఎస్.వీ.ఎన్ కు దక్కిందని ప్రశంసించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తులను వెలుగులోకి తేవడానికి ఎంత ఖర్చైనా వెనుకాడకుండా ముందుకు సాగుతున్నారని ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గొట్టిపర్తి మాధురి, డైరెక్టర్ గొట్టిపర్తి వృతీక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## ఇంట్ర స్కూల్ ఛాంపియన్ శాంతి గ్రూప్

పంద్రాగస్టు వేడుకల సందర్భంగా నిర్వహించిన అన్ని రకాల పోటీలలో ప్రతిభ కనబరిచి ఇంట్ర స్కూల్ ఛాంపియన్షిప్ ను శాంతి గ్రూప్ కైవసం చేసుకుంది. శాంతి గ్రూప్ కోఆర్డినేటర్ ఎండి. యూసుఫ్, కెప్టెన్ గొట్టిపర్తి సనయలు టీము సభ్యులు కప్ ను కరెస్పాండెంట్ గొట్టిపర్తి భాస్కర్, ప్రిన్సిపాల్ గొట్టిపర్తి మాధురి, డైరెక్టర్ గొట్టిపర్తి వృతీక్ ,మాజీ ఎంఈఓ మోహనాచార్యుల చేతుల మీదుగా అందుకున్నారు.

## స్కూల్ టాపర్ కు 5000 నగదు అందించిన బన్ని మాస్టర్

2024 మార్చి 10వ తరగతి పరీక్షల్లో ఎస్వీఎన్ టాపర్గా నిలిచిన ఎం మురారిని డాన్స్ మాస్టర్ బన్నీ ఐదువేల రూపాయల నగదు ఇచ్చి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ఈ నగదును అందిస్తున్నట్లు చెప్పారు. భాస్కర్ సార్ సారధ్యంలో నడుస్తున్న పాఠశాల విద్యార్థులకు ఎప్పుడు మేలు చేస్తుందని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరం 10/10 సాధించిన ప్రతి విద్యార్థికి లక్ష రూపాయలు ఇస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మక్తలా ఫౌండేషన్ సభ్యులు ఆర్ శివకుమార్, రాజశేఖర్, వేణు, వెంకటేష్ చారి, చారి, వెంకటాచారి, అంజి తదితరులు పాల్గొన్నారు.



























ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
16 ఆగస్టు
2024




# లోటస్ లాప్ పాఠశాలలో అంగరంగ వైభవంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




బోడుప్పల్, రోమింగ్ న్యూస్ : లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ దిల్ సుక్ నగర్, బోడుప్పల్ లలో ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. స్పెషల్ గెస్ట్ గా రంగయ్య హాజరయ్యారు. ముందుగా లోటస్ ల్యాప్ సంస్థల అధినేత తెలంగాణ గ్రీన్ అంబాసిడర్ డాక్టర్ లయన్ విద్యారత్న కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి ముందుగా దీప ప్రజ్వలన కార్యక్రమాన్ని చేశారు. ఆ తర్వాత జాతీయ జెండాను ఎగురవేశారు. అందరూ జాతీయగీతాన్ని ఆలపించారు. తర్వాత కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులందరూ బాగా చదువుకొని ఉద్యోగాల కోసం



ఎదురు చూడకుండా తమ సొంత కాళ్లపై నిలబడి మరో నలుగురికి ఉపాధి ఇచ్చే విధంగా తయారు కావాలని, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని, ఆ విధంగా ఉపాధ్యాయులందరూ విద్యార్థుల్ని తయారు చేయాలని, తల్లిదండ్రులు కూడా తగిన శ్రద్ధ వహించాలని చెప్పారు. తర్వాత ఆగస్టు 15 కార్యక్రమాలు మొదలయ్యాయి. చిన్నపిల్లలందరూ జాతీయ నాయకుల వేషధారణలతో, భారతమాత వేషధారణతో చూపరులను ఆకట్టుకున్నారు. విద్యార్థులందరూ దేశభక్తి గీతాలను ఆలపించారు, నృత్యాలు చేశారు. లఘు నాటికలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కోమటిరెడ్డి మంజులా రెడ్డి, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి మాధవి మేడం ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓక్ వుడ్ లో ఘనంగా జెండా పండుగ





సరూర్ నగర్, రోమింగ్ న్యూస్: ఓక్ వుడ్ పాఠశాల యందు 78వ స్వతంత్ర దినొత్సవ వేడుకలలో ముఖ్య అతిధిగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ డిఫెన్సె లాబొరేటరీస్ ఇ. ఏస్ నాయుడు, పాఠశాల వైస్ చైర్మన్ లయన్ %ఎశీఖీఅ తీవ.ు.ఎ% గోపాల్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి , డైరెక్టర్ శారద రెడ్డి, ప్రిన్సిపాల్ ఓ స్ శర్మ గారు, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు. ఈ వేడుకలు ముందుగా విద్యార్థుల గౌరవ వందనంతో ప్రారంభించి తరవాత జాతీయ పతాక ఆవిష్కరణ, జాతీయగీతం ఆలపించారు. స్వాతంత్ర్యం రావడానికి వారు చేసిన కృషిని, త్యాగాలను, కష్టాలను గురించి తమ ఉపన్యాసాల ద్వారా వివరించారు అనంతరం ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు దేశ స్వాత్యంత్రం రావడానికి గల పరిస్థితులను గురించి ప్రస్తుతం మన దేశం సాధించిన అభివృద్ధిని గురించి తమ ఉపన్యాసాల ద్వారా వివరించారు. పిదప విద్యార్థులు కరాటే, యోగా, స్కెటింగ్, సంగీత, నృత్యాలలో అద్భుతమైన విన్యాసాలను ప్రదర్శించారు.

# ఎంతో మంది అమరుల త్యాగ ఫలమే స్వాతంత్ర్యం

## గుట్ట మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట పురపాలక సంఘంలో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జెండా ఆవిష్కరణ చేసిన చైర్మన్ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని చైర్ పర్సన్ సుధాహేమేందర్ గౌడ్ అన్నారు. గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్, కమిషనర్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల,,కొఆప్షన్ సభ్యు,, మున్సిపల్ స్టాఫ్ సిబ్బందితో కలిసి పతాక ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ ఎరుకల సుధా హేమహేందర్ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు ఎన్నో మైలు రాళ్లను దాటుకొని భారత్ ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన దేశాల్లో ఒకటిగా నిలిచిందన్నారు. స్వాతంత్ర సమరయోధుల జీవిత గాథలను భారతీయులంతా ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం మున్సిపల్ పారిశుద్ధ సిబ్బందికి యూనిఫాంలో పంపిణీ అదేవిధంగా వారందరికీ కూడా 25 సంవత్సరాల నుండి పనిచేస్తున్న సిబ్బందికి ఎవరూ కూడా సిఆర్ కాపీ లేకపోవడంతో ఈరోజు కౌన్సిల్ అంతా కలిసి సిఆర్పి ఆపిల్ ని వారికి అందజేయడం జరిగింది సంతోషంలో మున్సిపల్ సిబ్బంది,,ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి,, వైస్ చైర్మన్ మెడబోయిన కాటంరాజు యాదవ్,, కౌన్సిలర్లు ముక్కెర్ల మల్లేష్ యాదవ్,, గౌలికర్ అరుణ రాజేష్,, బూడిద సురేందర్,, సీసా విజయలక్ష్మి కృష్ణ,, బిట్టు సరోజ హరీష్,,దండబోయిన అనిల్ యాదవ్,, ఆవుల సాయి మమత,, తాళ్లపల్లి నాగరాజు గుప్త,, బబ్బురి మౌనిక శ్రీధర్ గౌడ్,, కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య యాదవ్, సయ్యద్ బాబా,, గొర్ల పద్మ భాస్కర్,, ఎండి రిజ్వానా యాకూబ్,,పట్టణ అధ్యక్షులు భండారపు బిక్షపతి గౌడ్,, గుండ్లపల్లి నరసింహ గౌడ్,, శ్రీధర్ గౌడ్, ముక్కెర్ల బిక్షపతి, బూడిద జాని, స్థానిక నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు.




# 78వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు



వైజాగ్,రోమింగ్ న్యూస్ విశాఖపట్నం జిల్లా గాజువాక 67వ వార్డు సాయిరాం నగర్ లో గల స్వామి విద్యానికేతన్ హై స్కూల్ యొక్క ఆవరణములో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమైనాయి 8 గంటలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన 67వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు చే పతాకావిష్కరణ చేయగా, పెదగంట్యాడ పీహెచ్సీ డాక్టర్ పి హేమలత చే బాపూజీ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేశారు, ఈ సభకు స్వామి విద్యానికేతన్ ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మణ స్వామి పాలూరు అధ్యక్షత వహించారు, విశాఖ జిల్లా పౌర హక్కుల సంఘం అధ్యక్షులు తుంపాల శ్రీరామ్ మూర్తి మూర్తి చే వివిధ రకాల ఆటలలో మరియు వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు, బిజెపి నాయకులు బాటా శ్రీనివాసరావు దేశభక్తి గీతాలు పాడి విద్యార్థులకు వినిపించారు, ఈ కార్యక్రమానికి విచ్చేసిన గూటూరు శంకర్రావు గారు విద్యార్థులు ఉద్దేశించి మిగతా అతిధులతో పాటు విద్యార్థులు చెడలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ జి పద్మజ, మోహన్, లక్ష్మి , సూర్య కుమారి, రమాదేవి, ఏ లక్ష్మి , అరుణ టీచర్ మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి స్వామీ విద్యానికేతన్ కరస్పాండెంట్ శ్రీమతి పాలూరి దేవి గారు నిర్వహించారు విద్యార్థులకు బహుమతులు మెడల్స్ తో పాటు మిఠాయిలు పంచిపెట్టినట్లు తెలియజేశారు. ప్రధానంగా వచ్చిన అతిథులు అందరూ విద్యార్థులందరూ చిన్నప్పటినుండే వివిధ వ్యసనాలకు దూరంగా ఉండాలని సాధ్యమైనంత వరకు సెల్ఫోన్లకు దూరంగా ఉండాలని పదేపదే వక్కాణించటం జరిగినది అని ప్రిన్సిపల్ లక్ష్మణ్ స్వామి తెలియజేశారు.

# శ్రీశైలం మండలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో 78వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు



శ్రీశైలం, ఆగస్టు 15 ( రోమింగ్ న్యూస్ ) శ్రీశైలం మండలంలో సుండిపెంట గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో 78 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం జరిగింది .ఈ యొక్క కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు దేవిశెట్టి నాగసాయిరాం ,టీడీపీ సీనియర్ నాయకులు ఖాతా రామిరెడ్డి , జనసేన యువ నాయకులు కామిశెట్టి రామ, బీరాల సాయి ప్రసాద్, ఉప్పలపాటి ప్రశాంత్,బూదాల సామెల్, గోగు గురు బ్రహ్మం, ప్రేమ్ కుమార్, రఘు, సతీష్, వేస్లీ, ప్రవీణ్ కుమార్,అలిశెట్టి సాయి, అలిశెట్టి రాము, షేక్ రఫీ, శివారెడ్డి, షేక్ సుభాని,పితాని రాజు,మరియు జనసేన కార్యకర్తలు పాల్గొనడం జరిగింది .వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఇంత ఆనందంగా జరుపుకుంటున్నాం అంటే దానికి కారణం స్వతంత్ర సమరయోధుల త్యాగ ఫలితం అని, వారి చేసినా పోరాటం ఫలించి బ్రిటిష్ పాలకుల నుంచి విముక్తి పొంది ఈరోజు భారతదేశంలో జాతీయ జెండా పండుగ జరుపుకుంటున్నామని తెలియజేశాం. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు జండా పండుగ సందర్భంగా 100,250 రూపాయలు ఇచ్చేవారు కానీ ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రి వర్యులు జనసేన పార్టీ అధినేత శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రతి చిన్న పంచాయతీకి పదివేల రూపాయలు మేజర్ పంచాయతీలకు 25వేల రూపాయలు జెండా పండుగ ఘనంగా జరుపుకోవడానికి మంజూరు చేయడం చాలా సంతోషకరమైన విషయం అని తెలియజేశారు.

# దేవస్థానంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




శ్రీశైలం, ఆగస్టు 15 ( రోమింగ్ న్యూస్ ) : దేవస్థానంలో ఈ రోజు (15.08.2024) 78వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యనిర్వహణాధికారి శ్రీ డి.పెద్దిరాజు, పలు విభాగాల అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థాన పరిపాలనా కార్యాలయభవన ప్రాంగణంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమములో ముందుగా ఆలయసంప్రదాయాన్ని అనుసరించి మహాగణపతిపూజ జరిపించ బడింది. తరువాత జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పుష్పమాల అర్పించబడింది. అనంతరం స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది, హెూంగార్డు సిబ్బంది, పతాకవందనం చేశారు. తరువాత కార్యనిర్వహణాధికారి జాతీయపతాకావిష్కరణ చేశారు. అనంతరం జాతీయగీతం ఆలాపించబడింది. అనంతరం కార్యనిర్వహణాధికారివారు ప్రసంగిస్తూ ఎందరో దేశభక్తుల, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా లభించిన స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను మనం అనుభవిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్యోద్యమ ఘట్టాలను వివరించారు. ఇంకా వారు తమ ప్రసంగంలో గత సంవత్సరకాలములో దేవస్థానం సాధించిన ప్రగతిని తెలియజెప్పారు. క్షేత్రాన్ని దర్శించే భక్తుల సంఖ్య రోజురోజుకు అధికమవుతోందని, భక్తులరద్దీకనుగుణంగా ఆయా సౌకర్యాలు కల్పించాల్సి అవసరం ఉందన్నారు. భక్తులరద్దీకనుగుణంగా ఆయా సౌకర్యాల కల్పనకు తగు చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఒకవైపు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడంతో పాటు, క్షేత్రాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు మరిన్ని చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. క్షేత్రాభివృద్ధి అనేది నిరంతరం జరిగే ప్రక్రియ అని పేర్కొన్నారు. సిబ్బంది అందరు కూడా క్షేత్రాభివృద్ధిలో తమవంతు పాత్రను పోషించాలన్నారు. ఈ ప్రసంగంలో వారు దేవస్థానంలోని ఆయా విభాగాలు సాధించిన ప్రగతిని కూడా వివరించారు. కాగా కార్యక్రమములో భాగంగా పతావిష్కరణ తరువాత శ్రీ సాయిలిక్షితశ్రీ, విక్షితా శ్రీ నృత్య కళాశాల, నందికొట్కూరు వారు దేశభక్తి గేయాలకు సంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు.

# ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



భువనగిరి ఆగస్టు 15 (రోమింగ్ న్యూస్) భువనగిరి మున్సిపల్ పరిధి రాయగిరిలో 78వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన పోరాట యోధులు, అమ-రవీరులను గుర్తు చేసుకుంటూ రాయగిరిలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు మంద రఘుమారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాల వేసి ఈ సందర్భంగా దేశం కోసం వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మూడో వార్డ్ కౌన్సిలర్ చింతల కిష్టయ్య, కమలికర్ రాజు, వెంకటేష్, బోయిని పరమేష్, చక్రి, సాయి, భువనగిరి చంద్రయ్య, ప్రద్యున్ గౌడ్ అవనగంటి అనిల్, శ్రావణ్, ప్రశాంత్ మెడబోయిన మహేష్, శివ, విష్ణు, వెంకటేష్, శ్రీశైలం బత్తిని శ్రీకాంత్, సార జీవన్, బొజ్జ శ్రావణ్ కుమార్, సతీష్, రాజు, నరసింహ, శివ, మచ్చ రాము, లక్ష్మణ్, కుశంగల వెంకటేష్, మల్లికార్జున్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం 16 ఆగస్టు 2024




# జనగామలో ఘనంగా పంద్రాగస్టు

## ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం

### ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

జనగామ, ఆగస్టు 15: (రోమింగ్ న్యూస్) ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం రాత్రింబవళ్లు కృషి చేస్తుందని ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం జనగామ జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, మునిసిపల్ చైర్ పర్సన్ పోకల జమున, ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి లతో కలిసి ముఖ్య అతిథిగా ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని, జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసు కవాతులో పాల్గొని, గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుందన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడం ప్రారంభించిందని, ఉచిత బస్సు ప్రయాణం, మహాలక్ష్మి పథకం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం, గృహజ్యోతి పథకం, తదితర పథకాలతో ప్రజలకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు.

అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలను అందించిన ఉద్యోగులను ఎంపిక చేసి, వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు.

**జనగామ మున్సిపాలిటీకి అవార్డులు**

జనగామలో 15, 25, 28, 4, 6, 16 వార్డుల ను గుర్తిస్తూ ఆరు ఉత్తమ వార్డులను ఎంపిక చేసి , సంబంధిత మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.

అనంతరం ఈ వేడుకల సందర్భంగా ఆగస్టు 12వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడలు, ఆటల పోటీల్లో మహిళల విభాగం (చెస్)లో కె. సంధ్య రాణి, (మ్యూజికల్ చైర్)లో కె. సంధ్య రాణి, (లెమన్ అండ్ స్పూన్)లో వై. రత్న కుమారి, (100 మీ. స్పీడ్ వాకింగ్)లో ఎం. రాధిక, (కబడ్డీ)లో ఎం. మౌనిక %డ% టీం, (టగ్ ఆఫ్ వార్)లో పీ. అరుణ %డ% టీంలు గెలుపొందారు.

అదే విధంగా పురుషుల విభాగం (లాంగ్ జంప్)లో ఎం. ప్రశాంత్, (బ్యాడ్మింటన్)లో బీ. హరీష్ %డ% కె. శ్రీకాంత్, (వాలీ బాల్) వీ. అశోక్ %డ% టీం, (100 మీ. రన్)లో బీ. రేవంత్, (కబడ్డీ)లో ఎం. సోమల్లు %డ% టీం, (టగ్ ఆఫ్ వార్)లో ఏ. శ్రీధర్ %డ% టీం, (క్రికెట్)లో జనగామ డివిజన్ లో నిర్వహించిన వివిధ క్రీడలలో గెలుపొందిన వారికి మెడల్స్ తో పాటు కప్పులను అందజేశారు.

**ఉత్తమ డిప్యూటీ ఎమ్మార్వో గా చుంచు శంకర్**

జనగామ జిల్లా లో స్వతంత్ర దినోత్సవ వేడుకలలో, ఉత్తమ ఉద్యోగుల అవార్డు కార్యక్రమంలో భాగంగా, జనగామ జిల్లా నర్మెట్ట మండల రెవెన్యూ ఆఫీస్ లో పనిచేస్తున్న చుంచు శంకర కి ఉత్తమ డిప్యూటీ ఎమ్మార్వో అవార్డు రావడం పట్ల ఆయన సహోద్యుగులు హర్షం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా చుంచు శంకర మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగస్తులు చేస్తున్న విశేష సేవలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, గుర్తిస్తూ తనను అభినందిస్తూ ప్రత్యేకంగా అవార్డుని ఆలేరు శాసన సభ్యులు,ప్రభుత్వ విప్పు బిర్ల ఐలయ్య, జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ పోకల జమున, జనగామ కలెక్టర్ రిజ్వాన్ భాష, అడిషనల్ కలెక్టర్ లు రోహిత్ సింగ్, పీంకేష్ కుమార్ లు, డిసిపి రాజ మహేంద్ర నాయక్ చేతుల మీదగా ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.







# జనగామ మున్సిపల్ చైర్మన్‌కు అవమానం

### పంద్రాగస్టున జనగామ ప్రజలను అవమానించడమే టిఆర్ఎస్ శ్రేణుల ఆగ్రహం

జనగామ, ఆగస్టు 15: (రోమింగ్ న్యూస్) జనగామలో గురువారం ఘనంగా నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో జనగామ మున్సిపల్ చైర్మన్ పోకల జమున ను వేదికపైకి ఆహ్వానించకుండా అధికారులు అవమానించారని పేర్కొంటూ టిఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన చీఫ్ విప్ ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగాం ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, కలెక్టర్ రిజ్వాన్ భాషా తదితర ప్రముఖులు అనేకులు పాల్గొన్న ఈ వేడుకలలో వేదికపైకి జనగామ ప్రథమ పౌరురాలు అయిన జనగామ మున్సిపల్ ఛైర్ పర్సన్ పోకల జమున ను ప్రోటోకాల్ లేదంటూ అధికారులు అడ్డుకోవడం జనగామ ప్రజలను అవమానపరచడమే అంటూ వారు పేర్కొన్నారు. సరళ స్వభావము, సౌమ్యురాలు అయిన చైర్మన్ పోకల జమున అంకితభావంతో పనిచేస్తారని ప్రజల్లో విశ్వాసం చురగొన్నారు. తన ప్రవర్తనతో నెమ్మది స్వభావంతో శాంతంగా మాట్లాడుతూ అనేకమంది రాజకీయ నాయకుల మాదిరిగా కాకుండా నోటి దురుసు లేకుండా క్లిష్ట సమయాలలో కూడా మంచి పేరు సంపాదించుకున్న జనగామ మున్సిపల్ చైర్మన్ పోకల జమున ను పంద్రాగస్టు వేడుకలలో కాంగ్రెస్ నాయకులు కావాలనే అవమానించారని దీన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదంటూ పలువురు అభిమానులు వేదిక వద్దనే చైర్ పర్సన్ ను అవనించడం ఏంటి అంటూ అధికారులను బాహాటంగానే నిలదీశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో రాజకీయాలకు అవకాశం ఇవ్వకూడదని ఇది చింతించదగ్గ విషయమని వారు అన్నారు. ఈ క్రమంలో వేదికపై ఉన్న జనగామ ఎమ్మెల్యే ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కోరిన అనంతరం ఆమెను వేదిక ఫైకి అనుమతించారు . దీంతో ఉద్రిక్తంగా మారుతుంది అని పలువురు భావిస్తున్న తరుణంలో అనుకోకుండా తలెత్తిన ఈ పరిస్థితి సద్దు మనుగడం శుభ పరిణామం . ఈ విషయం పట్ల అధికారులు వివరణ ఇస్తూ ఎవరిని అవమానించే ఉద్దేశం ఎవరికీ లేదని ఒకరి తర్వాత ఒకరు ప్రముఖులు వేదికపైకి వస్తున్న క్రమంలో తొక్కిస్తాలాట జరగకూడదు అనే ఉద్దేశంతోనే మున్సిపల్ చైర్మన్ కొద్దిసేపు ఆగాలని రిక్వెస్ట్ చేయడం జరిగిందని ఈ చిన్న విషయాన్ని తప్పుగా భావిస్తూ కొంతమంది యువకులు అపార్థం చేసుకోవడం జరిగింది అంతేగాని మున్సిపల్ చైర్మన్ ను అవమానించాలని ఎవరికి ఎలాంటి దురుద్దేశం లేదంటూ మీడియాకు అధికారులు వివరణ ఇచ్చారు. ఇలాంటి సమయంలో కూడా మున్సిపల్ చైర్మన్ పోకల జమున ఎలాంటి ఆవేశానికి గురికాకుండా సంయమనాన్ని పాటిస్తూ హుందాగా స్థిత ప్రజ్ఞతతో వ్యవహరించడం నిజంగా అభినందనీయం.




# రాజ్యసభకు తెలంగాణేతర వ్యక్తిని ఎలా పంపిస్తారు

### తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టారు

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేతలు

హైదరాబాద్,ఆగస్ట్ 15 : రాజ్యసభకు తెలంగాణెతర వ్యక్తిని ఎంపిక చేయడంపై బిఆర్ఎస్ మండిపడింది. కె.కేశవరావు(కేకే) రాజీనామా చేసిన రాజ్యసభ స్థానానికి కాంగ్రెస్ నాయకుడు అభిషేక్ మను సింఘ్వి పేరు ప్రకటించడంపై బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణెతర వ్యక్తికి ఎంపీ సీటు కేటాయించడంపై కాంగ్రెస్ అధిష్ఠానంపై బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ నిప్పులు చెరిగారు. తెలంగాణకు చెందిన నేతలు అధిష్ఠానానికి కనిపించడం లేదా అంటూ ధ్వజమెత్తున్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర అస్తిత్వం, ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టిందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. అధిష్ఠానం పెద్దలు తెలంగాణ కాంగ్రెస్ నేతలను కీలుబొమ్మల్లా ఆడిస్తున్నారని ఆయన మండిపడ్డారు. రాజ్యసభ సభ్యత్వానికి కేకే రాజీనామా చేస్తే ఆ పార్టీ తరఫున అభ్యర్థిగా నిలబెట్టేందుకు వీహెచ్ సహా బీసీ, ఎస్సీ, మైనార్టీ నాయకులు వారికి కనిపించలేదా అంటూ ప్రశ్నించారు. తెలంగాణ విషయంలో అభిషేక్ సింఘ్వి ఏ రోజూ సానుకూలంగా స్పందించలేదని, అలాంటి వారికి ఎలా సీటు కేటాయిస్తారని వద్దిరాజు ధ్వజమెత్తారు.

ఞాష్ట్రంలో అర్హులు లేనట్లు ఢిల్లీ నేతకు రాజ్యసభ సీటు ఇవ్వడం తెలంగాణ ప్రజలను అవమానించడమే అని అన్నారు. సీతారామ ప్రాజెక్టు ప్రారంభించడం సంతోషమని, అయితే మంత్రులు చెప్పినట్లుగా ఏడెనిమిది నెలల్లో దాన్ని పూర్తి చేయడం సాధ్యం కాదన్నారు. ప్రాజెక్టులకు కాంగ్రెస్ నేతలు స్విచ్ ఆన్ చేయడం హర్షించదగ్గ విషయమని, అయితే అదే పనిగా గత పాలకులను అవమానపరచడం సరికాదని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ తేవడం వల్లే రేవంత్ రెడ్డి సీఎం, కిషన్ రెడ్డి కేంద్ర మంత్రి అయ్యారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సీఎంగా ఉన్నప్పుడు ఇతర రాష్ట్రాల వారికి రాజ్యసభ సీటు కేటాయించాలంటూ కేసీఆర్‌పై పెద్దస్థాయిలో ఒత్తిళ్లు వచ్చాయని, అయినా ఆయన లెక్క చేయకుండా రాష్ట్ర నేతలకే ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ వ్యతిరేకులకు కాంగ్రెస్ పదవులు ఇవ్వడం చాలా బాధ కలిగిస్తోందని మాజీ మంత్రి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ పదవులు అన్నీ తెలంగాణెళితరులకే ఇచ్చారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధిక సంఖ్యలో ఉన్న బీసీ నేతలకు అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర నేతలు లేదా తెలంగాణకు అనుకూలంగా ఉన్న వారికే సీట్లు కేటాయించాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హితవుపలికారు.

# ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు





కేసముద్రం,ఆగస్టు 15 (రోమింగ్ న్యూస్): కేసముద్రం మండల తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ దామోదర్ జండా ఎగరవేసారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హరిప్రసాద్,డిటీ ఎర్రయ్య,ఆర్ఐలు సౌజన్య, బాబు సూపరిడెంట్ సత్య ప్రకాష్,కృష్ణ,పవన్,భాస్కర్ పాల్గొన్నారు.కేసముద్రం పోలీస్ స్టేషన్ లో ఎస్సై మురలీధర్ రాజ్ జెండా ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కృష్ణమూర్తి సిబ్బంది పాల్గొన్నారు.

# జై భీమ్ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ..



భువనగిరి,ఆగస్టు15(రోమింగ్ న్యూస్ ) : జై భీమ్ ఆటో డ్రైవర్స్ యూనియన్ భువనగిరి ఆధ్వర్యంలో స్థానిక బస్సు స్టాండ్ దగ్గర 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి కొమ్ము జగదీష్ బాబు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ఆటో యూనియన్ అధ్యక్షులు అనిమల్ల ఆంజనేయులు, ఉపాధ్యక్షులు గూడా నర్సింగ్ రావు, కోశాధికారి ఎల్వర్తి శ్రీనివాస్, సభ్యులు యాట మధు, %ఎం% మాజీద్ , బాసాని నవీన్, ట్యాంక్ పాపసింగ్, మంద వెంకటేష్, ఉప్పలయ్య, కరకాల నరేష్, దర్గాయి రమేష్, నిజాం, %ఎం% సిద్ధిక్, %ఎం% మోసిన్ . జహంగీర్, సాదిక్ మాటూరి నాగరాజు,సూరారం, కరకర రమేష్, రమేష్ నాయక్, రాజేష్ 150 మంది ఆటో డ్రైవర్స్ పాల్గొన్నారు.

# మహిళ మెడలో పుస్తెలతాడు చోరి

భువనగిరి ,ఆగస్టు15(రోమింగ్ న్యూస్) : మహిళ మెడలో పుస్తెలతాడు చోరి చేసిన సంఘటన భువనగిరి పట్టణంలోని కిసాన్నగర్ లో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆర్బినగర్ కి చెందిన సిరికొండ బాగ్యలక్ష్మి భగవద్గీత %×% పారాయణం కోసం కిసాన్నగర్ కి వస్తుండగా వెనుక నుండి మోటర్ సైకిల్ పై వచ్చిన దుండగులు మెడలోని పుస్తెలతాడును లాక్కుని పరారయ్యారు. ఈ మేరకు భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్లో బాధితురాలు ఫిర్యాదు చేసింది.

# బెల్ట్ షాపు పై పోలీస్ దాడులు

భువనగిరి ,ఆగస్టు15(రోమింగ్ న్యూస్) : స్వాతంత్ర దినోత్సవం రోజున భువనగిరి రూరల్ ఎస్ఐ వి. సంతోష్ కుమార్ అద్వర్యంలో భువనగిరి మండలం లోని గచ్చుబావి లో అక్రమంగా మద్యం అమ్ముతున్న బెల్ట్ షాప్ పై దాడులు నిర్వహించారు. షాపు యజమాని జిల్లా రాము షాప్ లోని 25 బీర్ బాటిల్స్, 57 క్వార్టర్ బాటిల్స్ మద్యం సీజ్ చేసి అతని పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ఇంటి నుంచి అదృశ్యమైన వ్యక్తి మృతదేహం లభ్యం

భువనగిరి ,ఆగస్టు15(రోమింగ్ న్యూస్) : ఇంటి నుంచి అదృశ్యమైన వ్యక్తి మృతదేహం నాలుగు రోజుల అనంతరం లభ్యమైంది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక దోబి వాడకు చెందిన తాపీ మేస్త్రీ రత్నపురం ముత్యాలు (52) ఈ నెల 11న ఇంటి నుంచి అదృశ్యమయ్యాడు. ఆ రోజంతా వెతికినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో 12న పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో గురువారం ఉదయం బీబీనగర్ మండలంలోని గూడూరు సమీపంలో ఓ కల్వర్టులో ఓ మృ తదేహం పడి ఉండడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో మృతదేహాన్ని వెలికి తీసాక అప్పటికే నమోదైన మిస్సింగ్ కేసు ఫోటో ఆధారంగా మృతుడిని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం 16 ఆగస్టు 2024



# రాజ్‌భవన్‌లో ఎట్‌హోమ్‌కు సిఎం రేవంత్ హాజరు

### స్వయంగా స్వాగతించిన గవర్నర్ జిష్ణుదేవ్

### రెండ్రోజుల పర్యటకు ఢిల్లీకి సిఎం రేవంత్





హైదరాబాద్,ఆగస్ట్ 15 : పంద్రాగస్ట్‌ను పురస్కరించుకుని రాజ్‌భవన్‌లో గవర్నర్ బిష్ణుదేవ్ తేనీటి విందు ఇచ్చారు. ఎట్‌హోమ్ కార్యక్రమం నిర్వహిచడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు పలువురు హాజరయ్యారు. అలాగే పలువురు అధికారులు, ఇతర నేతలు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా వగర్నర్ దంపతులు స్వయంగా ఆహుతను ఆహ్వానించారు. ఇదిలావుంటే కార్యక్రమానికి విపక్ష బిఆర్ఎ÷– దూరంగా ఉంది. ఇకపోతే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ వెళ్లనున్నారు. రెండ్రోజులపాటు పర్యటించి వివిధ కంపెనీలతో భేటీ కానున్నారు. అలాగే రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై అధిష్ఠానం పెద్దలతో మాట్లాడనున్నారు. ఇటీవలే అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన సీఎం మరోసారి ఢిల్లీకి వెళ్లనుండడం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండ్రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఆపిల్, ఫాక్స్ కాన్ కంపెనీ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. తెలంగాణలో పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనపై వారితో చర్చించనున్నారు. అలాగే శనివారం రోజున కాంగ్రెస్ హై కమాండ్‌తో భేటీ కానున్నారు. నూతన పీసీసీ చీఫ్, మంత్రి వర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టులపై కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీలతో సీఎం రేవంత్ చర్చించనున్నారు. రాష్ట్ర సచివాలయం ఎదురుగా ఏర్పాటు చేయనున్న రాజీవ్ గాంధీ విగ్రహం ప్రారంభోత్సవ కార్యక్రమానికి సోనియా గాంధీని ఆహ్వానించనున్నారు. అలాగే వరంగల్‌లో నిర్వహించే రైతు కృతజ్ఞత సభకు రాహుల్ గాంధీని ఆహ్వానిస్తారు. అదే రోజు సాయంత్రం తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు.

## కెటిఆర్..మీ నాయన నేర్పిన సంస్కారం ఇదేనా?

### బస్సుల్లో మహిళలు బ్రేక్ డ్యాన్స్ చేసుకోవాలా

### గత పదేళ్లుగా క్లబ్బులు, పబ్బుల కల్చర్ ప్రోత్సహించారు

### తోణం మహిళలకు క్షమాపణలు చెప్పాలన్న సీతక్క

హైదరాబాద్,ఆగస్ట్ 15 : తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో మహిళలు బ్రేక్ డ్యాన్సులు, రికార్డింగ్ డ్యాన్సులు వేసుకోవచ్చని మాజీ మంత్రి కేటీఆర్ చేసిన అభ్యంతర వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన సంగతి తెలిసిందే. ఈ అవకాశంపై రాష్ట్రంలోని మహిళలు హర్షం వ్యక్తం చేస్తుండగా.. కేటీఆర్ మాత్రం తీవ్ర అభ్యంతర వ్యాఖ్యలు చేయడంతో యావత్ మహిళా లోకం ఒక్కసారిగా భగ్గమన్నది. కేటీఆర్ వ్యాఖ్యలపై తాజాగా.. మంత్రి సీతక్క వీడియోను రిలీజ్ చేశారు. మాజీ మంత్రి వ్యాఖ్యలను సీతక్క తీవ్రంగా తప్పుబట్టారు. 'ఆర్టీసీ బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్స్‌లు, రికార్డింగ్ డాన్స్‌లు చేసుకోవచ్చని కేటీఆర్ అత్యంత జుగుప్సాకరంగా మాట్లాడారు. మీ తండ్రి కేసీఆర్‌గారు మీకు నేర్పిన గౌరవం సంస్కారం ఇదేనా కేటీఆర్?. మీ ఆడపడుచులు అంతా బ్రేక్ డాన్స్‌లు చేస్తున్నారా?. ఆడవాళ్ళంటే మీకు గౌరవం లేదు. మహిళల పట్ల కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం. భేషరతుగా కేటీఆర్ తెలంగాణ మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలి. ఆడవాళ్ళను కించపరిచే విధంగా బ్రేక్ డాన్సులు చేసుకోండి అనడం మీ బుర్రలో ఉన్న బురదకు నిదర్శనం. గత పది సంవత్సరాలు హైదరాబాద్‌లో క్లబ్బులు, పబ్బులు, బ్రేక్ డాన్సులు ఎంకరేజ్ చేసిన చరిత్ర మీది. మహిళలు ఆర్థికంగా ఎదగాలని మహిళల కోసం సంక్షేమ పథకాలను అమలుపరు–స్తున్నాము. అందులో భాగంగా పేద మహిళలకు రవాణా భారాన్ని తగ్గించేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నాం. శ్రమ జీవులు, శ్రామిక మహిళలు ప్రయాణ సమయంలో సమయం వృధా చేయకుండా ఏదో పని చేసుకుంటే తప్పేంటి?' అని కేటీఆర్‌పై సీతక్క ప్రశ్నల వర్షం కురిపించారు. 'ఇంటి వద్ద చేసుకునే చిన్నా చితక పనులు బస్సుల్లో చేసుకుంటే.. వారిని బ్రేక్ డ్యాన్స్‌లు వేసుకోమనడం దుర్మార్గం. మహిళలు బ్రేక్ డ్యాన్స్‌లు చేసుకోండి అనే మాటలు నీ నోటికి ఎలా వచ్చాయి కేటీఆర్..? కేటీఆర్ మాట్లాడిన మాటలు అత్యంత అసభ్యకరంగా ఉన్నాయి. మహిళలు పట్ల అసభ్యకర మాటలు మాట్లాడిన కేటీఆర్ తీరును ఖండిస్తున్నాను. తెలంగాణ మహిళలను బ్రేక్ డ్యాన్స్ చేసుకోండి అనే ధైర్యం ఎలా వచ్చింది కేటీఆర్..?. తెలంగాణ మహిళలకు కేటీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలి.. ఆయనతో పాటు బీఆర్ఎస్ పార్టీ కూడా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఉపయోగపడే పథకాలు మీకు నచ్చవు. ఉచిత బస్సు ప్రయాణ ఆలోచన మీకు రాలేదు.. పదేండ్లు మీరు చేయలేదు. మేము చేస్తే దాని మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆర్టీసీలో ప్రయాణాలు చేసేవాళ్లు తప్పుడు పనులు చేస్తున్నారన్నట్టుగా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. గుమ్మడికాయ దొంగలు అంటే కేటీఆర్ భుజాలు తడుముకోవడం ఎందుకు..?. కేటీఆర్ తక్షణ మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి' అని సీతక్క డిమాండ్ చేశారు.

## శభాష్ ..రంగనాథ్

### హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ప్రశంసలు

హైదరాబాద్,ఆగస్ట్ 15 : హైడ్రా చేపడుతున్న కూల్చివేతలపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నా.. ఆ సంస్థ కమిషనర్ ఏవీ రంగనాథ్ వెనకడుగు వేయకపోవడం పట్ల మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి ప్రశంసించారు. భాగ్యనగర వ్యాప్తంగా హైడ్రా చేపడుతున్న కూల్చివేతలపై మురళి గురువారం ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన ఏవీ రంగనాథ్ పై ప్రశంసల వర్షం కురిపించారు. దీంతోపాటు ఓ పాలనపరమైన సూచన కూడ చేశారు. 'రంగనాథ్ శభాష్.. మంచి పని చేస్తున్నారు. అలాగే ముందుకు సాగండి. ప్రజాప్రతినిధులు చాలా మంది దీనిని సహజంగా తీసుకొని అడ్డగోలుగా ప్రభుత్వ, చెరువు శిఖం భూములను ఆక్రమిస్తున్నారు. గత పాలకులు మేం తింటాం మీరు తినండి అని అందరిని దొంగలుగా మార్చారు. లక్షల కోట్ల భూములను, ప్రాణాలను రక్షించే చెరువులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. భవిష్యత్తు తరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలి' అని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌కి తెలంగాణ సీఎంవో, డీజీపీ అధికారిక ఎక్స్ అకౌంట్లను ట్యాగ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రంగనాథ్‌కి పూర్తి ప్రోత్సాహాన్ని ఇవ్వాలని ఆయన కోరారు. మనం విధుల్లో పారదర్శకంగా ఉండడమే కాదు ఉన్నట్టు కూడా కనిపించాలని, ఇది రంగనాథ్‌కి తాను ఇస్తున్న అడ్మినిస్ట్రేటివ్ టిప్ అని ఎక్స్‌లో రాసుకొచ్చారు. ముఖ్యమంత్రి హైడ్రాని మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు.

## సాగర్ ఆయకట్టుకి గోదావరి జలాలు తరలింపు లక్ష్యం

### జిల్లాలోని 6.74లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తాం

### రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం,ఆగస్ట్ 15 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నాగార్జున సాగర్ ఆయకట్టుకి గోదావరి జలాలు తరలించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జిల్లాలోని 6.74లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు తుమ్మల తెలిపారు. వ్యవసాయానికి గోదావరి జలాలు అందించేందుకు భద్రాద్రి రాముడి సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటిచ్చారని మంత్రి చెప్పారు. అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా వైరాలో ఏర్పాటు చేసిన మూడో విడత రైతు రుణమాఫీ భారీ బహిరంగ సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. రాజీవ్ కెనాల్ ద్వారా వైరా ప్రాజెక్టుకి గోదావరి జలాలు అందించడం కోసం సీతారామ ప్రాజెక్టు మూడు పంపు హౌస్‌లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ప్రారంభించినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన కేవలం మూడు, నాలుగు నెలల్లోనే రూ.600 కోట్లతో సీతారామ ప్రాజెక్టు స్ట్రక్చర్స్ ఏర్పాటు చేసి నీళ్లు విడుదల చేసినట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గంలో రాజీవ్ కెనాల కోసం భూములు ఇచ్చిన రైతన్నలకు చేతులెత్తి నమస్కరించారు. భూములు ఇచ్చిన ప్రతి అన్నదాతకూ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దేవుడు దయవల్ల కృష్ణా, గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు వచ్చాయంటూ మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. జిల్లాలో నాగార్జున సాగర్ ఆయకట్టు కింద పంటలకు సాగునీరు అందించే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తున్నట్లు మంత్రి తుమ్మల చెప్పారు. సీతారామ ప్రాజెక్టు మిగులు పనులకు రూ.10వేల కోట్లు ఖర్చయినా ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే నాలుగేళ్లల్లో పూర్తి చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. పాలేరు రిజర్వాయర్‌కు గోదావరి జలాలు తరలించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, జిల్లా రైతుల కోరికని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

## మరో రెండేళ్లలో సీతారామ పూర్తి

### మంత్రులు పొంగులేటి, ఉత్తమ్ కుమార్ వెల్లడి

భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్ట్ 15 : సీతారామ ప్రాజెక్టును ఆగస్టు 15, 2026నాటికి పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి పరీవాహక ప్రాంతం నుంచి కృష్ణా పరీవాహక ప్రాంతానికి నీళ్లు తరలించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని వారు ఉద్ఘాటించారు. ప్రాజెక్టు మూడు పంప్ హౌస్‌లు ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రులు మీడియాతో మాట్లాడారు. గురువారం సీతారామ ప్రాజెక్టు మూడు పంప్ హౌస్‌లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భట్టి విక్రమార్క ప్రారంభించారు. మొదటి పంప్‌హౌస్‌ను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించగా, ములకలపల్లి మండలం కమలాపురం వద్ద మూడో పంప్ హౌస్‌ను మంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు. అలాగే పూసుగూడెంలో సీతారామ ప్రాజెక్టు రెండో పంప్ హౌస్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్విచ్ ఆన్ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సహా కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. 'గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీతారామ ప్రాజెక్టు డీపీఆర్ చూస్తే 39శాతం పనులు మాత్రమే చేసినట్లు తెలుస్తోంది. కమిషన్లకు కక్కుర్తి పడి ప్రాజెక్టుకు మోటార్లు పెట్టారు. గత ప్రభుత్వం కుక్క గోతులు తవ్వింది తప్ప డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ తవ్వలేదు. 80వేల పుస్తకాలు చదివిన కేసీఆర్‌కు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో రిజర్వాయర్ నిర్మించడం తెలియలేదు. స్వయంగా రోళ్లపాడు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన మాజీ సీఎం కేసీఆర్ దాన్ని కనీసం పట్టించుకోలేదు' అని అన్నారు. సీతారామ ప్రాజెక్టుకు 67 టీఎంసీల హైడ్రాలజీ క్లియరెన్స్ తెచ్చిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సీడబ్ల్యూసీ అప్రూవల్ మరో పది రోజుల్లో రానున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రాజెక్టు మూడు పంప్ హౌస్‌లు ప్రారంభించామని, ఆగస్టు 15, 2026నాటికి సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రూ.1.81లక్షల కోట్లు ఖర్చు పెట్టి కూడా సాగునీళ్లు ఇవ్వడంలో విఫలం అయ్యిందని ఆయన మండిపడ్డారు. నాగార్జున సాగర్ నీళ్లు రాని సమయంలో రాజీవ్ కెనాల్ ద్వారా గోదావరి నీళ్లతో ఆయకట్టు స్థిరీకరణ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## ప్రకృతి విపత్తులతో అతలాకుతలం

### ప్రజల ప్రాణ,ఆస్తి నష్టంవరదలపాటు

### వయనాడ్ మిగిల్చిన విషాదం అపారం

న్యూఢిల్లీ,ఆగస్ట్ 15 : దేశవ్యాప్తంగా భారీవర్షాలు,వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. వయనాడ్ సహా ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లో రెండోదఫా వరదలు ఆ రాష్ట్రాలను కుంగదీస్తున్నాయి. ఎందరో వరదల్లో కొట్టుకుపోతున్నారు. సహాయక చర్యలు అందక అనేకులు ఇక్కట్లు పడుతున్నారు. వివిధ రాష్ట్రాల్లో ఇటీవలి వర్షాలకు వరద నష్టం విపరీతంగా ఉంటోంది. సాయం కోసం మళ్లీ కేంద్రం వైపు చూడాల్సిన ఆగత్యం ఏర్పడింది. దేశస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న వేళ అనేకులు నీటిలోనే గడపాల్సిన దుర్గతి పట్టింది. ఇలాంటి దుస్థితి పోయేలా దేశాన్ని విపత్తు నిర్వహణా రంగంలో పటిష్టం చేసుకోవాల్సి ఉంది. ఇటీవలి కాలంలో ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా వరదలు ముంచెత్తాయి. భారీ వర్షాల మూలంగా పెద్దయెత్తున నీరు వచ్చి చేరుతుండడంతో ప్రధానమైన డ్యాముల గేట్లను తెరవాల్సి రావడంతో దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధనం లో చిక్కుకుని విలవిల్లాడుతున్నాయి. వయనాడ్ విషాదం అంతాఇంతా అని చెప్పలేం. వందకు పైగానే ఆచూకీ లేదు. ఎక్కడ కొట్టుకు ఓయారో జాడలేదు. కేంద్రం విదిలింపులపై రాష్ట్రాలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాయి. విపత్తుల సమయంలో ఇలాంటి విమర్శలకు తావులేకుండా స్వతంత్ర వ్యవస్థ రంగంలోకి దిగి ప్రజలను కాపాడడంతో పాటు, సహయాక చర్యల్లో నిమగ్నమయ్యేలా ఉంటే విమర్శలకు ఆస్కారం ఉండదు. ఎంతగా నీరు వచ్చినా అంతా సముద్రం పాలయ్యింది. అన్నింటికి మించి వరదల్లో ప్రజలు మునిగినా పాలకులు వారిపట్ల కనీస దయను కూడా ప్రకటించడం లేదు. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, విరిగిపడుతున్న కొండ చరియలు, తెగిపోయిన రోడ్లు సాధారణ పౌర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. లోతట్టు ప్రాంత ప్రజలను సకాలంలో సహాయక శిబిరాలకు తరలిం చడం, ప్రాణ నష్టాన్ని తగ్గించగలగడం అన్నది ఇలాంటి సమయాల్లో ముఖ్యం. పునరావాస శిబిరాల్లో బాధితులకు మంచినీరు, ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యమే. ప్రత్యేక యంత్రాంగం ఉండివుంటే వెంటనే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టే వీలుంటుంది. విపత్తు నిర్వహణ అన్నది ఉమ్మడి వ్యవహారంగా ఉంటనే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణం ఆదుకునేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీనికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా నిధులను సమకూర్చాలి. లేదా కేంద్ర,రాష్ట్రాలు ఉమ్మడిగా నిధులు సమకూర్చాలి. అలాగే దీనిని సైన్యంలో ఒక భాగంగా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. భారత్ లాంటి దేశానికి ఇది తక్షణావసరమని పాలకులు గుర్తించాలి. ఇప్పటివరకు జరిగిన అనేక విపత్తులను దృష్టిలో పెట్టుకుని తగిన తర్ఫీదు ఇచ్చి స్వయం శక్తిగా దీనిని రూపొదించాలి. దేశంలో ఎక్కడ ఏ మూలన ఎలాంటి ఉపద్రవం వచ్చిపడినా తక్షణం రంగంలోకి దిగేలా అన్ని రాష్ట్రాల్లో సన్నద్ధంగా ఉండేలా చూడాలి. ప్రస్తుత వ్యవస్థలో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర విపత్తు, సహాయక బృందాలు ప్రశంసనీయమైన కృషిచేస్తున్నాయి. అయితే ఇందులో ప్రధాన భూమిక రాష్ట్రాలదిగానే ఉంటోంది. అలాగాకుండా వ్యవస్థ ఉంటే సాయం కోసం కేంద్రంవైపు చూడాల్సిన ఆగత్యం రాదు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, చలన చిత్ర పరిశ్రమ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఉదారంగా ముందుకు వచ్చి విరాళాలం దిస్తున్నారు. అయితే ఏటా ఎక్కడో ఓ చోట ఇలాంటి విపత్తులు సర్వ సాధారణంగా మారిన దశలో ప్రత్యేక, శాశ్వత ఏర్పాటు అవసరాన్ని గుర్తించాలి. అసాధారణ వరదలు కావడంతో పెద్దయెత్తున ఆస్తినష్టం కలిగించాయి. హిమాచల్ ప్రదేశ్, కేరళ రాష్ట్రాలు ఇంకా భారీ వర్షాలతో అల్లాడుతున్నాయి. మహారాష్ట్ర అల్లాడుతోంది. దీంతో సాయంకోసం ఇరు రాష్ట్రాలు ఎదురు చూస్తున్నాయి. దేశంలోని వివిధ ప్రాంతాల్లో భారీగా వరదలు వచ్చి పడ్డాయి. అనేక భవనాలు, రోడ్లు ధ్వంసం అయ్యాయి. కళ్లముందే భవనాలు, కొండచరియలు కూలిపడ్డాయి. చెట్లు కూకటి వేళ్లతో కూలాయి. మొత్తం జలమయ మయ్యాయి.

## పెయింట్ కంపెనీలో అగ్నిప్రమాదం

హైదరాబాద్,ఆగస్ట్ 15 : అంబర్‌పేట్‌లో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. అలీ కేఫ్ సమీపంలోని పెయింట్ కంపెనీలో మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో కంపెనీకి ఆనుకొని ఉన్న ఇంటిలో ఓ మహిళకు స్వల్ప గాయాలయ్యాయి. దీంతో ఆమెను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాలనీల మధ్యలో అగ్ని ప్రమాదం సంభవించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనాస్థలానికి చేరుకుని మంటలు ఆర్పే ప్రయత్నం చేసారు.

## మణిపూర్‌లో అసాధారణ పరిస్థితులు

### *అక్కడ పర్యటించి నిజాలు తెలుసుకోండి .. ప్రధాని మోడీకి రాహుల్ వినతి*

న్యూఢిల్లీ,ఆగస్ట్ 15 : జాతుల మధ్య హింస కారణంగా ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో అసాధారణ పరిస్థితులు నెలకొన్నాయని.. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో పర్యటించాలని ప్రధాని నరేంద్ర మోదీకి లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు తీసుకు వచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పని చేస్తున్నాయనే భావన మణిపూర్ ప్రజల్లో సాధ్యమైనంత త్వరగా తీసుకు రావాలని ప్రధాని మోదీకి ఈ సందర్భంగా రాహుల్ గాంధీ సూచించారు. ఆగస్ట్ 15వ తేదీ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న వేళ.. గురువారం ఎక్స్ వేదికగా ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మణిపూర్ ప్రజలకు సంబంధించిన ఫోటోను ఆయన షేర్ చేశారు. జాతుల మధ్య వైషమ్యాల కారణంగా మణిపూర్ ప్రజలకు ఓదార్పు ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీకి ఈ సందర్భంగా ఆయన సూచించారు.తేదాది మేలో మణిపూర్‌లోని కుకీ, మెయితీ జాతుల మధ్య జరిగిన ఘర్షణలో దాదాపు 200 మందికిపైగా మరణించారు. ఈ ఘర్షణ చోటు చేసుకున్న నాటి నుంచి ఆ రాష్ట్రంలో రాహుల్ గాంధీ మూడు సార్లు పర్యటించారు. జులైలో సైతం రాహుల్ గాంధీ పర్యటించారు. ఈ సందర్భంగా ఇంఫాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ చాలా కాలం క్రితం మణిపూర్‌లో పర్యటించారన్నారు.యన మరోసారి ఈ రాష్ట్రంలో పర్యటించి.. మణిపూర్‌లో ఏం జరిగిందో తెలుసుకోవాలన్నారు. మణిపూర్ ప్రజలే కాదు.. దేశ ప్రజలంతా ఆ రాష్ట్రంలో ప్రధాని మోదీ పర్యటించాలని కోరుకుంటున్నారని తెలిపారు. అలా పర్యటించడం ద్వారా ఆ రాష్ట్ర ప్రజల భావాలను ప్రధాని మోదీ తెలుసుకుంటారనే భావన వారిలో వ్యక్తమవుతుందని చెప్పారు. మణిపూర్‌లో నెలకొన్న పరిస్థితులను చక్కదిద్దేందుకు కేంద్రానికి కాంగ్రెస్ పార్టీ తన వంతు సహకారం అందిస్తుందని ప్రధాని మోదీకి ఈ సందర్భంగా రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.

## బాసర పుణ్యక్షేత్రంలో చోరీ కలకలం

### అర్ధరాత్రి చోరీకి పాల్పడ్డ దుండగుడు

బాసర,ఆగస్ట్ 15 : ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో చోరీ కలకలం రేపుతుంది. రాత్రి 10.30 గంటల సమయంలో దుండగుడు అమ్మవారి ఆలయంలో ప్రవేశించి హుండీలను పగలగొట్టి చోరీలకు పాల్పడ్డాడు. అనంతరం అక్కడే ఉన్న ప్రధాన హుండీని తెరవడానికి శతవిధాల ప్రయత్నం చేసి విఫలమయ్యాడు. చోరీ చేస్తున్న దృశ్యాలు అన్ని సిసి కెమెరాలో రికార్డు అయింది. అంతకు ముందు దొంగ హోంగార్డుల కళ్లు కప్పి లడ్డు పులిహోర టికెట్ కౌంటర్‌ను పగలగొట్టి కౌంటర్‌లోని నగదు దోచుకున్నాడు. అనంతరం తాపీగా గోశాల నుండి ఇనుప కంచెను తొలగించి గోపురంపై నుండి ఆలయంలోకి 10.30 ప్రాంతంలో ప్రవేశించాడు. అమ్మవారి ఆలయంలోని ఉపఆలయం దత్తాత్రేయ ఆలయం ముందర హుండీని పగలగొట్టి నగదును దోచుకెళ్లినట్టు తెలుస్తోంది. అనంతరం మహాంకాళి ఆలయం ముందర ఉన్న కౌంటర్‌ను తెరిచి వస్తువులను చిందవందర చేశాడు. ఆగంతకుడు సుమారు ఆలయంలో గంటకు పైగా భద్రతా సిబ్బంది కళ్లు కప్పి చోరీ చేస్తున్నా పసిగట్టలేకపోవడంపై తీవ్ర అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. పోలీసులు ఫింగర్ ప్రింట్, డాగ్‌స్క్వాడ్‌తో క్షుణ్ణంగా పరిశీలించారు. అమ్మవారి ఆలయంలో చోరీ జరిగిన ఆలయాన్ని బైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్,ముథోల్ సీఐ మల్లేష్, ఆలయ ఈవో విజయరామారావు పరిశీలించారు.

## కాశ్మీర్‌లో టెర్రరిస్టుల అరికట్టేందుకు యాక్షన్ ప్లాన్

### కొత్త డిజిపిగా నళినీ ప్రభాత్ నియామకం

న్యూఢిల్లీ,ఆగస్ట్ 15 : జమ్మూకశ్మీర్ శాంతి భద్రతలకు సంబంధించి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. జమ్ముకశ్మీర్‌లో ఈ మధ్య కాలంలో ఉగ్రదాడులు అధికమయ్యాయి. ఈ నేపథ్యంలో ఉగ్రమూకల దాడులను అరికట్టేందుకు కేంద్ర హోంశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. సీనియర్ ఐపీఎస్ అధికారి అయిన నళిన్ ప్రభాత్‌ను జమ్మూ కశ్మీర్ స్పెషల్ డీజీగా నియమించింది. సెప్టెంబర్ 30వ తేదీ ప్రస్తుతం డీజీగా ఉన్న ఆర్‌ఆర్ స్వైన్ పదవీ విరమణ చేయనున్నారు. ఆయన రిటైర్‌మెంట్ తర్వాత నళిన్ ప్రభాత్ బాధ్యతలు స్వీకరిస్తారు. ఈ మేరకు కేంద్ర హోం శాఖ ఆదేశాలు జారీచేసింది. ఆర్‌ఆర్ స్వైన్ రిటైర్మెంట్ తర్వాత జమ్ముకశ్మీర్ డీజీపీగా నళిన్ ప్రభాత్ బాధ్యతలు స్వీకరిస్తారని కేంద్ర హోంశాఖ స్పష్టం చేసింది. తక్షణమే ఆయనను జమ్ముకశ్మీర్ పంపాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఏపీ క్యాడర్‌కు చెందిన 1992 ఐపీఎస్ అధికారి అయిన 55 ఏళ్ల నళిన్ ప్రభాత్.. ఆంధ్రప్రదేశ్‌లోని యాంటీ నక్సల్స్ ఫోర్స్ గ్రేహౌండ్స్‌ను నడిపించారు. అలాగే కశ్మీర్‌లో సీఆర్పీఎఫ్ ఆపరేషన్లను నిర్వహించిన అనుభవం ఆయన సొంతం. నళిన్ ప్రభాత్‌కు మూడు పోలీస్ గ్యాలెంట్రీ మెడల్స్ ఉన్నాయి. ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లో నళిన్ ప్రభాత్‌కు అద్భుతమైన ట్రాక్ రికార్డు ఉంది. సీఆర్పీఎఫ్‌లో పనిచేస్తున్న సమయంలో ఆయన కశ్మీర్లో ఇన్‌స్పెక్టర్ జనరల్, అడిషనల్ డైరెక్టర్ జరనల్ ఆఫ్ ఆపరేషన్స్‌గా పనిచేశారు. అయితే నేషనల్ సెక్యూరిటీ గార్డ్ డీజీగా ఉన్న ఆయన పదవీకాలాన్ని కేంద్రం ఇటీవల తగ్గించింది. ఎన్ఎస్‌జీ చీఫ్‌గా నళిన్ ప్రభాత్ పదవీకాలాన్ని తగ్గిస్తూ కేంద్ర హోం శాఖ ప్రతిపాదనలకు కేబినెట్ అపాయింట్‌మెంట్ కమిటీ కూడా ఆమోదం తెలిపింది. అలాగే ఆంధ్రప్రదేశ్ నుంచి అరుణాచల్ ప్రదేశ్, గోవా, మిజోరాం, కేంద్రపాలిత ప్రాంతాల కేడర్‌కు మూడేళ్ల పాటు లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకూ పంపుతూ నిర్ణయం తీసుకుంది. 10 ÷ఖణ నుంచి 63 కిలోలకు తగ్గించారు.. యువకుడిని ప్రత్యేక వాహనంలో తీసుకెళ్లి సర్జరీ మరోవైపు జమ్ముకశ్మీర్‌లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో ఆ ప్రాంతంపై పట్టు ఉన్న నళిన్ ప్రభాత్ సేవలు అవసరమని కేంద్రం భావించింది. సీఆర్పీఎఫ్‌లో ఉన్నప్పుడు కశ్మీర్‌లో పనిచేసిన అనుభవం ఉండటంతో ఆయనను జమ్ముకశ్మీర్ స్పెషల్ డీజీగా నియమించింది. మావోయిస్టులు, తీవ్రవాద వ్యతిరేక ఆపరేషన్లలో అనుభవం ఉన్న వ్యక్తి కావటంతో కశ్మీర్‌లో ఉగ్రవాదులను కట్టడి చేసేందుకు, సరిహద్దుల నుంచి జరిగే చొరబాట్లను నియంత్రించేందుకు వీలు కలుగుతుందని కేంద్ర హోంశాఖ భావిస్తోంది.

## బస్సుల్లో మహిళల బ్రేక్ డ్యాన్స్ వ్యాఖ్యలు

### కెటిఆర్ వ్యాఖ్యలపై మహిళా కమిషన్ సుమోటో కేసు

హైదరాబాద్,ఆగస్ట్ 15 : భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ వ్యాఖ్యలను తెలంగాణ మహిళా కమిషన్ సుమోటోగా తీసుకుంది. మహిళల పట్ల కేటీఆర్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్టు మహిళా కమిషన్ అభిప్రాయపడింది. తెలంగాణ మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు ఉన్నాయని కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద 'ఎక్స్'లో పోస్టు చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలపై విచారణ జరపాలని మహిళా కమిషన్ ఆదేశించింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంపై కేటీఆర్ తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బస్సుల్లో అల్లం– వెల్లుల్లి, కుట్లు, అల్లికలు చేసుకుంటే తప్పేంటన్న మంత్రి సీతక్క వ్యాఖ్యలపై స్పందించారు. 'బస్సుల్లో కుట్లు, అల్లికలు మేం వద్దనట్లేదు. అవసరమైతే బ్రేక్ డ్యాన్స్‌లు వేసుకున్నా మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. బస్సుల్లో సీట్ల కోసం ప్రయాణికులు తన్నుకుంటున్నారు. ఆర్టీసీ సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. బస్సుల సంఖ్య పెంచాలని కోరుతున్నాం' అని కేటీఆర్ అన్నారు. మరోవైపు, కేటీఆర్ వ్యాఖ్యలపై రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీరాజ్ శాఖమంత్రి సీతక్క మండిపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని కేటీఆర్ జీర్ణించుకోలేక పోతున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా తన పద్ధతి మార్చుకోవాలని సూచించారు. మహిళలపై కేటీఆర్‌కు ఏ మాత్రం గౌరవం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బేషరతుగా మహిళా సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ప్రజలు మెచ్చేలా కాంగ్రెస్ పాలన

### కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్15 : ప్రజలు మెచ్చే విధంగా కాంగ్రెస్ పాలన ఉందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిననాటి నుంచి 8 నెలల్లో పార్టీ పూర్తి నాయకత్వం ప్రజల్లోనే ఉందన్నారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడూ ప్రజల వద్దకు వెళ్లలేదని ఆక్షేపించారు. హైదరాబాద్‌లో ఆయన గురువారం మాట్లాడుతూ.. '8 నెలలుగా కాంగ్రెస్ నాయకత్వం ప్రజల్లోనే ఉంది. గత పదేళ్లుగా ప్రజల మధ్య కేసీఆర్ ఏనాడూ రాలేదు. అందుకే ప్రజలు బీఆర్ఎస్‌ను ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించారు. ప్రజలు నచ్చి, మెచ్చే పాలనను మా ప్రభుత్వం అందిస్తోంది. వారు ఇచ్చిన సమయాన్ని వృథా చేయట్లేదు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవకతవకలు, లోపాలు అన్ని ఇన్నీ కావు. వాటన్నింటినీ సవరిస్తాం. తప్పు చేసిన వారికి శిక్ష పడేలా చేస్తాం. ఆ తప్పిదాలు మరోసారి జరగకుండా చూస్తాం. ఆగస్టు 15తో 2 లక్షల రుణమాఫీ పూర్తయింది. రుణమాఫీ కానివారెవరైనా మిగిలితే అందరికీ మాఫీ చేస్తాం. ఇంత స్పష్టంగా మా పాలన కొనసాగుతుంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు. అధికారం పోయే సరికి కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌కు పిచ్చి లేస్తోంది. వారికి నిద్ర కూడా పట్టడం లేదు. 8 నెలలకే ఉపఎన్నికలు వస్తాయని ఎందుకు ప్రచారం చేస్తున్నారు. ఉప ఎన్నికల పిచ్చిఏంటి? కేటీఆర్‌కు ఎన్నికలు అంటే అంత ఇష్టమా. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సున్నా సీట్లు ఇచ్చిన విషయం మర్చిపోయారా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ సొంత గడ్డా మెదక్‌లోనే బీఆర్ఎస్ ఓడిపోయింది. ట్రబుల్ షూటర్ అని బీఆర్ఎస్ నేతలు పిలుచుకునే హరీశ్‌రావుకు ఏమైంది. మెదక్‌లో బీఆర్ఎస్‌కు మూడో స్థానం వచ్చిందన్న విషయాన్ని కేటీఆర్ మర్చిపోయారా. బీఆర్ఎస్ నేతలు ఉప ఎన్నికల జపాన్ని వీడాలి. ప్రజా సమస్యలపై సూచనలిస్తే స్వాగతిస్తాం. గోబల్స్ ప్రచారాన్ని ఆపండి. రూ. 2 లక్షల రుణమాఫీ బీఆర్ఎస్ నేతల కళ్ళ ముందే చేశాం. కనపడడం లేదా. కళ్ళకు గంతలు కట్టుకున్నారా, లేక రైతుల సంతోషాన్ని ఓర్వలేకపోతున్నారా? అని విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ గల్లీ పార్టీ.. మాది ఢిల్లీ పార్టీ. తెలంగాణ ప్రజలు సోనియా, రాహుల్‌గాంధీలకు ఓటేశారు. కేటీఆర్ ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. గల్లీ పార్టీ లీడర్ గల్లీలో ఉన్నారు. మా ఢిల్లీ పార్టీ లీడర్ ఢిల్లీలో ఉన్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రతీ పనిని మా అగ్రనేతకు చెబుతాం' అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం 16
ఆగస్టు 2024



# ప్రతి క్రీడాకారుడూ చాంపియనే


## పారిస్ అథ్లెట్లతో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: 'పారిసలో పాల్గొన్న ప్రతి అథ్లెటూ చాంపియనే. మా ప్రభుత్వం క్రీడా రంగానికి మద్దతు కొనసాగిస్తుంది. అత్యున్నత క్రీడా సదు-పాయాలు కల్పించేలా చర్యలు చేపడుతుంది' అని ప్రధాని మోదీ తెలిపారు. పారిసలో ఒలింపిక్స్‌లో తలపడిన భారత బృందం ప్రధానిని ఆయన నివాసంలో గురువారం కలిసింది. ఈ సందర్భంగా ప్రధాని వారిని అభినందించడంతోపాటు అథ్లెట్లతో ముచ్చటించారు. 'పారిస్ ఒలింపిక్స్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులను కలుసుకోవడం అద్భుతంగా ఉంది. ఆ మెగా ఈవెంట్ సందర్భంగా అథ్లెట్లకు ఎదురైన అనుభవాల గురించి తెలుసుకున్నా' అని ప్రధాని ఎక్స్‌లో పేర్కొన్నారు.

**2036 ఒలింపిక్స్ నిర్వహణకు సిద్ధమవుతున్నాం..**

ప్రపంచ అతి పెద్ద క్రీడా పోటీలను నిర్వహించే సత్తా భారత్‌కు ఉందని ప్రధాని మోదీ నొక్కి చెప్పారు. ఈక్రమంలో 2036 ఒలింపిక్స్ నిర్వహణకు ఉన్న ఏ అవకాశాన్నీ వదలబోమని ఎర్రకోటనుంచి చేసిన స్వాతంత్ర్యదిన ప్రసంగంలో స్పష్టంజేశారు. '2036 విశ్వక్రీడలను నిర్వహించాలన్నది భారత్ స్వప్నం. అందుకోసం మేం ఇప్పటికే చర్యలు ప్రారంభించాం' అని ఆయన గుర్తుచేశారు. భారత్‌తోపాటు సౌదీ అరేబియా, ఖతార్, తుర్కియే 2036 ఒలింపిక్స్ నిర్వహణకు ప్రధానంగా పోటీ పడుతున్నాయి. ఇక భారత్ నుంచి అహ్మదాబాద్ ఆతిథ్య నగరంగా రేస్‌లో నిలిచింది.




**ఈ పిస్టల్‌తోనే పతకాలు..**

పారిసలో 10 మీ. ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత, సరబ్ జోత్‌తో కలిసి మిక్స్‌డ్‌లో మొత్తం రెండు కాంస్య పతకాలు సాధించిన షూటర్ మనూ భాకర్‌తో ప్రధాని మోదీ ప్రత్యేకంగా ముచ్చటించారు. ఆ పోటీలలో తాను ఉపయోగించిన పిస్టల్‌ను మోదీకి చూపడంతోపాటు దానిని ఎలా ఉపయోగిస్తానో ఆమె వివరించింది. సరబ్ జోత్‌తోపాటు కాంస్య పతకం నెగ్గిన రైఫిల్ షూటర్ స్వప్నిల్ కుశాలేతో కూడా ప్రధాని ప్రత్యేకంగా మాట్లాడారు. పురుషుల 57 కిలోల విభాగంలో కాంస్య పతకం కైవసం చేసుకున్న రెజ్లర్ అమన్ సెహ్రావత్ మోదీతో ఫొటో దిగడంతోపాటు తాను సంతకం చేసిన భారత జెర్సీని ప్రధానికి అందజేశాడు. అలాగే కాంస్య పతకం సాధించిన పురుషుల హాకీ జట్టు ప్రధానికి ప్రత్యేక కానుక అందజేసింది. జట్టు సభ్యులు సంతకాలు చేసిన జెర్సీ, హాకీ స్టిక్‌ను మోదీకి బహూకరించింది. విశ్వ క్రీడల తర్వాత హాకీకి వీడ్కోలు పలికిన గోల్‌కీపర్ శ్రీజేష్, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ కాంస్య పతకాలను ధరించి ప్రధానితో ఫొటో దిగారు. క్రీడల మంత్రి మన్‌సుఖ్ మాండవ్య, భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉష తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు ఉదయం ఎర్రకోట వద్ద జరిగిన స్వాతంత్ర్య వేడుకలకు భారత అథ్లెట్లు హాజరయ్యారు.

## డే/నైట్ టెస్టులు భారత్‌లో నిర్వహిచడం లేదు

ఇటీవలి కాలంలో ప్రతి సిరీస్‌లో ఒక్క డే/నైట్ టెస్టు (పింక్ టెస్టు) అయినా ఏర్పాటు చేయడం సాధారణమైంది. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ దేశాల్లో ఎక్కువగా పింక్ బాల్ టెస్టులు జరుగుతున్నాయి. భారత్ వేదికగా జరిగే సిరీసుల్లో మాత్రం పింక్ టెస్టు ఆడటం లేదు. చివరిసారిగా 2022లో శ్రీలంకతో భారత్ తలపడింది. ప్రపంచంలోనే ధనిక బోర్డు అయిన బీసీసీఐ ఆధ్వర్యంలో ఇప్పటివరకు కేవలం మూడు మ్యాచులే జరిగాయంటే ఆశ్చర్యపోవాల్సిన విషయమే. భారత్‌లో పింక్ టెస్టులు ఎందుకు నిర్వహించడం లేదో బీసీసీఐ కార్యదర్శి జై షా సమాధానం ఇచ్చారు. వచ్చే నెలలో భారత్ పర్యటనకు బాంగ్లాదేశ్ రానుంది. ఈ రెండు పర్యటనలో టెస్టులు, మూడు టీ20లు జరగనున్నాయి. తాజాగా జై షా మాట్లాడుతూ 'భారత్‌లో పింక్ టెస్టులు ఆడకూడదనే నిబంధనలు లేవు. మన స్టేడియాల్లో డే/నైట్ మ్యాచ్‌లు ఆడితే రెండు రోజుల్లోనే ఫలితం వస్తుంది. దాంతో అభిమానులు, బ్రాడ్‌కాస్టర్లు ఆర్థికంగా నష్టపోతారు. టెస్టు మ్యాచ్ కోసం ఫాన్స్ ఐదు రోజుల పాటు టికెట్‌ను కొనుగోలు చేస్తాడు. కేవలం 2-3 రోజుల్లోనే మ్యాచ్ ముగిసిపోతే తీవ్ర నిరాశకు గురవుతాడు. మిగతా రోజులకు రిఫండ్ ఉండదు' అని అన్నారు. త్వరలో ప్రారంభం కానున్న జాతీయ క్రికెట్ అకాడమీ కొత్త క్యాంపస్‌లో అథ్లెట్లకు సైతం సేవలు అందిస్తామని జై షా చెప్పారు. 'నీరజ్ చోప్రా వంటి ఒలింపిక్ అథ్లెట్లకూ మెరుగైన సేవలు అందించాలన్నదే మా లక్ష్యం. త్వరలోనే కొత్త ఎన్‌సీఏను ప్రారంభిస్తాం. ఇందులో మూడు ప్రపంచస్థాయి మైదానాలు, 45 ప్రాక్టీస్ పిచ్‌లు, ఇండోర్ క్రికెట్ పిచ్‌లు, ఒలింపిక్ సైజ్ స్విమ్మింగ్ పూల్ తదితర సదుపాయాలు ఉన్నాయి. మౌలిక వసతులు అందరు క్రీడాకారులకు ఉపయోగపడతాయి' అని చెప్పుకొచ్చారు.

## సంజూ శాంసన్‌కు దక్కని చోటు..

సెప్టెంబర్ 5 నుంచి ప్రారంభం కానున్న దేశవాళీ టోర్నీ దులీప్ ట్రోఫీ 2024 కోసం బీసీసీఐ సెలెక్టర్లు బుధవారం నాలుగు జట్లను ప్రకటించారు. శుభ్‌మన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్, అభిమన్యు ఈశ్వరణ్, శ్రేయస్ అయ్యర్‌లను కెప్టెన్‌లుగా ఎంపిక చేశారు. అయితే దులీప్ ట్రోఫీకి టీమిండియా వికెట్ కీపర్ సంజూ శాంసన్‌ను బీసీసీఐ సెలెక్టర్లు ఎంపిక చేయలేదు. వికెట్ కీపర్‌లుగా ధ్రువ్ జురెల్, ఎన్ జగదీషన్, అభిషేక్ పోరెల్, ఇషాన్ కిషన్, కేఎస్ భరత్‌లకు అవకాశం ఇచ్చారు. ఐపీఎల్ 2024లో అదరగొట్టిన సంజూ శాంసన్‌కు టీ20 ప్రపంచకప్ 2024లో చోటు దక్కింది. మెగా టోర్నీకి ఎంపికైనా.. ఒక్క మ్యాచ్ ఆడే అవకాశం రాలేదు. ఇటీవల శ్రీలంక పర్యటనలో వచ్చిన రెండు అవకాశాలను సంజూ వృథా చేసుకున్నాడు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లోనూ ఖాతా



తెరవకుండానే పెవిలియన్ చేరాడు. దాంతో సంజూని సెలెక్టర్లు పూర్తిగా పక్కనపెట్టారు. సంజూ ఎంపిక కాకపోవడంపై సోషల్ మీడియాలో అతడు మరోసారి చర్చల్లోకి వచ్చాడు. సంజూకు మరోసారి అన్యాయమే జరిగింది' అని కొందరు.. 'పాపం సంజూ' అని మరికొందరు అంటున్నారు. ఐపీఎల్‌లో ఇరగదీస్తాడు కానీ జాతీయ జట్టులో రాణించడు అనే అపవాదు సంజూ శాంసన్‌కు ఉంది. ఐపీఎల్ ప్రదర్శనతో భారత జట్టులో చోటు దక్కించుకుని.. అంతర్జాతీయ మ్యాచ్‌లలో చేతులెత్తేస్తాడు. తాజాగా కూడా ఇదే జరిగింది. ఇక సంజూ కెరీర్ క్లోజ్ అయినట్టే అని సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. భారత్ తరపున 30 టీ20లు, 16 వన్డేలు ఆడి.. 1000 పరుగులు కూడా చేయలేదు. ఐపీఎల్‌లో 168 మ్యాచ్‌లలో 4419 రన్స్ చేశాడు.

## నీరజ్ చోప్రాతో ప్రేమ నిజం కాదు

పారిస్ ఒలింపిక్స్ 2024లో రెండు పతకాలు సాధించి రికార్డు సృష్టించిన భారత షూటర్ మను బాకర్ పేరు సోషల్ మీడియాలో మార్మోగిపోతోంది. మను ఏం చేసినా అది ట్రెండింగ్‌లోకి వచ్చేస్తోంది. ఈ క్రమంలోనే భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రాతో మను మాట్లాడిన వీడియో ఇటీవల వైరల్ అయింది. అంతేకాదు మను తల్లి నీరజ్‌తో మాట్లాడడం, తలపై చోప్రా చేతిని ఉంచి ఒట్టు తీసుకున్నట్లుగా కనిపించడంతో నెట్టింట ఊహాగానాలు మరో స్థాయికి వెళ్లాయి. మనుతో నీరజ్ ప్రేమలో ఉన్నాడని, త్వరలోనే ఇద్దర పెళ్లి జరిగే అవకాశాలు ఉన్నాయని వార్తలు చక్కర్లు కొట్టాయి. నీరజ్ చోప్రాతో ప్రేమ, పెళ్లి వార్తలను మను బాకర్ కుటుంబసభ్యులు ఖండించారు. తాజాగా మను కూడా స్పందించారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని చెప్పారు. 'నెట్టింట వచ్చిన వార్తలను నేను కూడా విన్నాను. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదు. నీరజ్ చోప్రాతో నేను మాట్లాడాను. అప్పుడు ఎవరో వీడియో తీశారు. మా మధ్య పెద్దగా ఇంటరాక్షన్ లేదు. ఈవెంట్ల సందర్భంగా కలిసినప్పుడే మాట్లాడుకుంటాం. మేమిద్దరం ప్రేమలో ఉన్నట్లు వస్తున్న వార్తలన్నీ అవాస్తవం. మా అమ్మ నీరజ్‌తో మాట్లాడినప్పుడు నేను అక్కడ లేను. వారిద్దరూ ఏం మాట్లాడుకున్నారో నాకు తెలియదు' అని మను చెప్పారు. పారిస్ ఒలింపిక్స్‌లో మను బాకర్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో కాంస్యం గెలిచింది. షూటర్ సరబ్‌జోత్ సింగ్‌తో కలిసి 10 మీటర్ల పిస్టల్ మిక్స్‌డ్ డబుల్స్‌లో మరో కాంస్య పతకం కైవసం చేసుకుంది. పారిస్ ఒలింపిక్స్ ముగింపు వేడుకల్లో హాకీ దిగ్గజం పీఆర్ శ్రీజేశ్‌తో కలిసి భారత పతాకధారిగానూ మను వ్యవహరించారు. మరోవైపు జావెలిన్ త్రో ఫైనల్లో రెండో స్థానంలో నిలిచిన నీరజ్ చోప్రా రజతం సాధించాడు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
Roaming News



# బాలీవుడ్‌లో శ్రీలీల తేడా కొట్టదుగా?

సౌత్ లో కమర్షియల్ హీరోయిన్ గా దూసుకుపోతున్న అందాల భామ శ్రీలీల. పెళ్ళిసంద మూవీతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. ఈ బ్యూటీ మొదటి చిత్రంతో ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. తరువాత రవితేజకి జోడీగా చేసిన ధమాకా కమర్షియల్ హిట్ అయ్యింది. నెక్స్ట్ వచ్చిన ఆదికేశవ డిజాస్టర్‌గా నిలిచింది, భగవంత్ కేసరి మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అయిన కూడా శ్రీలీల ఆ చిత్రంలో హీరోయిన్ కాదు. ఈ ఏడాది సంక్రాంతికి గుంటూరు కారం సినిమాతో ఈ బ్యూటీ ప్రేక్షకుల ముందుకొచ్చి సందడి చేసింది. ఈ సినిమాలో సాంగ్స్ బాగున్నా కూడా శ్రీలీల క్యారెక్టర్ కి పెద్దగా ప్రాధాన్యత లేదు. మూవీ కూడా కమర్షియల్ గా ఫెయిల్ అయ్యింది. దీంతో తెలుగులోనే శ్రీలీల కెరియర్ సోసోగా సాగుతోంది. శ్రీలీల హోప్స్ అన్ని కూడా డిసెంబర్ లో రాబోయే రాబిన్ హుడ్ సినిమా మీదనే ఉన్నాయి. ఉస్తాద్ భగత్ సింగ్ తో పాటు రవితేజతో మరో సినిమాని శ్రీలీల చేస్తోంది. ఈ రెండు వచ్చే ఏడాది రానున్నాయి. శ్రీలీల స్టోరీ సెలక్షన్ కరెక్ట్ గా లేదనే మాట సినీ విశ్లేషకుల నుంచి ప్రస్తుతం వినిపిస్తోంది. ప్రస్తుతం హీరోయిన్స్ లలో చాలా మంది తమ పాత్రలకి ప్రాధాన్యత ఉంది అనుకుంటేనే మూవీస్ ఒప్పుకుంటున్నారు. స్టార్ హీరోయిన్ గా పాన్ ఇండియా లెవల్ లో దూసుకుపోతున్న రష్మిక చాలా సెలక్టివ్ గా మూవీస్ చేస్తోంది. భగవంత్ కేసరి సినిమా చూస్తే శ్రీలీల మంచి మంచి టాలెంటెడ్ యాక్టర్ అనిపిస్తుంది. కానీ ఇప్పటి వరకు హీరోయిన్ గా ఆమె ప్రాధాన్యత లేని పాత్రలే చేసిందని ఫిల్మ్ క్రిటిక్స్ అంటున్నారు. దర్శకులు కూడా శ్రీలీలలో గ్లామర్, డాన్స్ టాలెంట్ ని చూసి అవకాశాలు ఇస్తున్నట్లు అనిపిస్తోంది. ఇదిలా ఉంటే ఇప్పుడు శ్రీలీల బాలీవుడ్ లోకి అడుగుపెడుతోంది. సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా తెరకెక్కనున్న మిట్టీ మూవీలో శ్రీలీల హీరోయిన్ గా ఎంపికైందంట. అక్టోబర్ నుంచి ఆమె షూటింగ్ లో జాయిన్ అవ్వనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉత్తరాఖండ్ లో ఈ మూవీ రెగ్యులర్ షూట్ జరుగుతోంది. గత కొంతకాలంగా సిద్ధార్థ్ కి బాలీవుడ్ లో సక్సెస్ లు లేవు. అతని సినిమాలకి పెద్దగా బిజినెస్ కూడా జరగడం లేదనే టాక్ వినిపిస్తోంది. బాలీవుడ్ డెబ్యూ సినిమానే అలాంటి స్టార్ కి జోడీగా శ్రీలీల గ్రీన్ సిగ్నల్ ఇచ్చి పెద్ద రిస్క్ చేస్తుందనే మాట వినిపిస్తోంది. సినిమా ఏ మాత్రం తేడా కొట్టిన మరల బాలీవుడ్ దర్శకులు శ్రీలీలపై దృష్టి పెట్టే ఛాన్స్ ఉందదని సినీ విశ్లేషకులు అంటున్నారు. అయితే ఈ చిత్రంలో మంచి బలమైన పాత్రలో శ్రీలీల నటిస్తుందంట. మిట్టీ మూవీ ఆమెకి బాలీవుడ్ లో ఎంత వరకు క్రేజ్ తీసుకొస్తుందనేది అప్పుడే చెప్పలేం. ఇదిలా ఉంటే గతంలో వరుణ్ ధావన్ కి జోడీ ఆమె ఒక సినిమాలో కన్ఫర్మ్ అయ్యిందనే ప్రచారం జరిగింది. దాంట్లో వాస్తవం లేదని ఆ చిత్రం నిర్మాత తేల్చేశారు. దీంతో హిందీలో శ్రీలీల డెబ్యూ మూవీగానే మిట్టీ తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది.

# సమంత.. అందరికి ఇచ్చిపడేసింది..


సమంత రూత్ ప్రభు ప్రస్తుతం తన ఫోకస్ మొత్తం కూడా కెరీర్ పైనే పెట్టినట్లు తెలుస్తోంది. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకుంటూ భవిష్యత్తు ప్రాజెక్టులపై ఎప్పటికప్పుడు ఒక ప్లాన్ వేసుకుంటూ ముందుకు సాగుతోంది. రకరకాల రూమర్స్ ఎన్ని వస్తున్నా కూడా అమ్మడు ఎప్పుడూ కూడా వాటిపై పెద్దగా రియాక్ట్ అవ్వడం లేదు. ఇక గాసిప్స్ పుట్టుకొచ్చినప్పుడు కూడా సామ్ తన మౌనంతోనే బలమైన సమాధానం ఇస్తోంది. జీవితానికి సంబంధించిన అనేక రకాల అంశాలపై సామ్ అప్పుడప్పుడు కొన్ని కొటేషన్స్ ఇస్తూ ఉంటుంది. నాగచైతన్యతో విడాకుల అనంతరం పలు అనారోగ్య సమస్యలను కూడా ఎదుర్కొన్న సమంత ట్రీట్మెంట్ తీసుకొని మళ్ళీ కెరీర్ పై దృష్టి పెట్టింది. అలాగే సోషల్ మీడియాలో తరచుగా తన ఉనికిని చాటుకునే విధంగా ఫొటోలు విడియోలు పోస్ట్ చేస్తూనే ఉంటుంది. వీలైనంత వరకు అనవసరమైన గాసిప్స్ పైన పెద్దగా రియాక్ట్ కాదు.

అయితే ఇటీవల నాగచైతన్య - శోభితా దూళిపాల ఎంగేజ్మెంట్ తో మళ్ళీ ఒక్కసారిగా సమంత పేరు ట్రెండింగ్ లోకి వచ్చింది. సంబంధం లేని రూమర్స్ లో సమంత పేరును హైలెట్ చేయడం సామ్ ఫ్యాన్స్ కు అస్సలు నచ్చడం లేదు. శోభితా చెల్లి పేరు కూడా సమంత అనే టాపిక్ ఒక రోజు ట్రెండ్ అవ్వగా, ఇప్పుడు సమంత ఒక దర్శకుడితో డేటింగ్ లో ఉందంటూ మరొక ఫేక్ న్యూస్ ను వైరల్ చేస్తున్నారు. ఇక సమంత చాలా రోజుల తరువాత అన్ని రూమర్స్ కు ఒక కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేసింది. అది కూడా చాలా సింపుల్ గా ఒక కొటేషన్ తో ఇచ్చి పడేసింది. శాంతి మరియు నిశ్శబ్ద మ్యూజియం.. అనే కొటేషన్ ఉన్న టీ షర్ట్ ధరించిన ఆమె అనవసర రూమర్స్ ఎన్ని వచ్చినా ప్రశాంతంగా ఉండడమే బెటర్ అన్నట్లు మంచి కౌంటర్ ఇచ్చింది. సమంత చాలా పవర్ఫుల్ అని గతంలో చాలాసార్లు రుజువు చేసింది. ఇక ఈ సందేశం ఇస్తూ గాగుల్స్ తో మంచి గర్వంతో ఇచ్చిన స్టిల్ సూపర్బ్ అనేలా ఉంది. తనకు నచ్చని విషయంలో చాలా పదునైన సమాధానాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉంటుంది. ఇక ఇప్పుడు రూమర్స్ గురించి ఆమె పెద్దగా సీరియస్ అవ్వకుండా మౌనంగా ఉంటూనే ఇలా సమాధానం ఇచ్చింది. ప్రస్తుతం ఆమె కెరీర్ మంచి ట్రాక్ లోనే కొనసాగుతోంది. సమంత ఫ్యాన్స్ కూడా ఆమె సినిమాల కోసం ఎదురుచూస్తున్నారు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో తెరకెక్కిన సిటాడెల్ త్వరలోనే విడుదల కానున్న విషయం తెలిసిందే. అలాగే సొంత ప్రొడక్షన్ లోనే ఒక సినిమా చేస్తున్న సమంత ఒక హారర్ వెబ్ సీరీస్ చేసేందుకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.



# చిత్రసీమలో కొనసాగాలా వద్దా అన్నది ప్రేక్షకుల నిర్ణయం

ఎమర్జెన్సీ' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో కంగనా రనౌత్ నటనకు ఫుల్‌స్టాప్ పెట్టనున్నారంటూ వస్తోన్న వార్తలపై కంగనా రనౌత్ మరోసారి స్పందించారు. తన తాజా చిత్రం 'ఎమర్జెన్సీ' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఆమె ఈ విషయంపై మాట్లాడారు. ఇండస్ట్రీలో కొనసాగాలా.. లేదా అనేది ప్రేక్షకులు నిర్ణయిస్తారన్నారు. 'నేను నటిగా కొనసాగాలా.. వద్దా అనేది ప్రేక్షకుల తీర్పుపై ఆధారపడి ఉంటుంది. రాజకీయాల్లోకి వస్తానని ఎప్పుడూ అనుకోలేదు. కానీ, ప్రజలు నన్ను గెలిపించి నాయకురాలిని చేశారు. ఏ పార్టీ తరఫున పోటీ చేశాననేది పక్కన పెడితే.. నేను ఎన్నికల్లో పోటీ చేయాలని ప్రజలు బలంగా కోరుకున్నారు. అందుకే నన్ను గెలిపించారు. అలాగే 'ఎమ్జర్గ÷నీస్' ఫలితంపై నా నటన జీవితం ఆధారపడి ఉంది. నేను అనుకున్న విజయం సొంతమైతే ఇండస్ట్రీలో ఉంటాను. ఒకవేళ రాజకీయాల్లో నా అవసరం ఎక్కువ ఉందని భావిస్తే ఆ రంగంలోనే కొనసాగుతా. మనకు అవసరమైన, గౌరవనీయమైన చోట ఉండాలి. ప్రస్తుతానికి ఈ విషయంలో నేను ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు' అని చెప్పారు. ఇక కంగనా నటించిన తాజా చిత్రం 'ఎమర్జెన్సీ' ఎట్టకేలకు విడుదలకు సిద్ధమైంది. పలు వాయిదాల అనంతరం సెప్టెంబర్ 6న ప్రేక్షకుల ముందుకు రానుంది. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జీవితం ఆధారంగా ఈ సినిమాని తెరకెక్కించారు. ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తూ నిర్మాతగానూ వ్యవహరించిన కంగనా ఇందిరాగాంధీ పాత్రలో నటించారు. జయప్రకాష్ నారాయణ్ పాత్రలో అనుపమ్ ఖేర్, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి పాత్రలో శ్రేయస్ తల్పడే కనిపించనున్నారు.



Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986